1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 02 డిసెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 02 December 2025 PAGES : 8 PRICE : 3/-

## స్వర్ణ చతుర్భుజి అంటే వాజ్‌పేయే గుర్తుకొస్తారు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 01)

మండపేట, మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: దేశంలోని ప్రధాన నగరాలను అనుసంధానిస్తూ నిర్మించిన స్వర్ణ చతుర్భుజి రహదారుల గురించి వింటే మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ గుర్తుకొస్తారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చెప్పారు. దిల్లీ, ముంబయి, చెన్నై, కోల్‌కతాలను కలిపే 5,846 కిలోమీటర్ల జాతీయ రహదారుల ప్రాజెక్టును ప్రారంభించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట బైపాస్ జంక్షన్‌లో వాజ్‌పేయీ విగ్రహాన్ని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరితో కలిసి ఆయన ఆవిష్కరించారు. పురందేశ్వరి మాట్లాడుతూ అటల్‌జీ అంటే అన్ని పార్టీల నాయకులకూ ప్రత్యేక గౌరవం ఉండేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా.. వాజ్‌పేయీ ఐరాస భద్రతామండలి సమావేశంలో భారత ప్రతినిధిగా పాల్గొని తన వాగ్ధాటితో ఆకట్టుకున్నారని గుర్తుచేశారు.

## డ్రామాలొద్దు.. టిప్స్ ఇస్తా రండి

### విపక్షాలకు మోదీ చురకలు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 01)

దేశాభివృద్ధి కోసం విపక్షాలు ప్రభుత్వంతో కలిసి రావాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించారు. పరాజయాన్ని అంగీకరించే మనసు ప్రతిపక్షాలకు లేదని దుయ్యబట్టారు. సభా సమయాల్లో డ్రామాలు వద్దని, చట్టసభల్లో చర్చలు తప్పనిసరని హితవు పలికారు. సోమవారం శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మీడియాతో మాట్లాడారు. -మిగతా 2లో

## దేవ్‌జీని కోర్టులో ప్రవేశపెట్టేలా చూడండి.. పవన్ కల్యాణ్‌కు మావోయిస్టు నేత కుటుంబం విజ్ఞప్తి



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఎక్స్‌లో లేఖ రాసిన దేవ్‌జీ సోదరుడి కుమార్తె సుమ

కోర్టులో హాజరుపరచాలి లేదా లొంగిపోవడానికి అవకాశం కల్పించాలన్న సుమ

40 ఏళ్లుగా ఆయన కోసం ఎదురుచూస్తున్నామని లేఖలో ఆవేదన

4

## ఆ మాట చెప్పినందుకు ప్రజలు మాకు అనూహ్య మద్దతు ఇచ్చారు

ఉంగుటూరులో చంద్రబాబు

'పేదల సేవలో' ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి

సూపర్ సిక్స్‌ను కొంతమంది ఎగతాళి చేస్తే తాము సూపర్ హిట్ చేశామని వ్యాఖ్య

తెలంగాణ సహా పొరుగు రాష్ట్రాల్లో అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 01)

ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నర్మించుకోవాలనే ఆకాంక్షతో తాను కోరితే ప్రజలు కూటమి అభ్యర్థులను 164 సీట్లలో గెలిపించి తమకు అపూర్వ మద్దతును అందించారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఇన్ని సీట్లు ఇవ్వడం ద్వారా ప్రజలు తమ బాధ్యతను మరింత పెంచారని ఆయన పేర్కొన్నారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గంలో జరిగిన 'పేదల సేవలో' ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొందరు సూపర్ సిక్స్‌ను ఎగతాళి చేశారని, అయితే ప్రజల మద్దతుతో దానిని సూపర్ హిట్ చేసి చూపించామని అన్నారు. గత 18 నెలల్లో పెన్షన్ల కోసమే రూ. 50,763 కోట్లు ఖర్చు చేశామని ఆయన వెల్లడించారు. సంక్షేమం కోసం దేశంలో ఎవరూ ఈ స్థాయిలో నిధులు కేటాయించలేదని ఆయన అన్నారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాలు కూడా ఈ స్థాయిలో సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని ఆయన తెలిపారు. ప్రతి ఏడాది రూ. 33 వేల కోట్ల చొప్పున ఐదేళ్ల కూటమి ప్రభుత్వం హయాంలో రూ.1.65 లక్షల కోట్ల మేర వ్యయం చేస్తున్నామని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రతీ నెల 63 లక్షల మందికి పైగా పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. -మిగతా 2లో

## విశాఖలో గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం

కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం

హాజరైన ఎంపీ భరత్, ఎమ్మెల్యే రామకృష్ణబాబు

రూ. 7 కోట్లతో గ్లాస్ బ్రిడ్జ్ నిర్మాణం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 01)

విశాఖలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభమైంది. సుమారు రూ. 7 కోట్ల నిధులతో ఈ గ్లాస్ బ్రిడ్జిని కైలాసగిరిపై నిర్మించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ భరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ పాల్గొన్నారు. ఈ గ్లాస్ బ్రిడ్జ్ నిర్మాణానికి 40 ఎంఎం మందం కలిగిన ల్యామినేటెడ్ గాజును వినియోగించారు. ఈ గాజును జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్నారు. గ్లాస్ బ్రిడ్జ్ ఒకేసారి 500 టన్నుల బరువు మోయగలదు. 250 కి.మీ. -మిగతా 2లో

## ధాన్యం ఎగుమతికి ప్రత్యేక రైలు: మంత్రి నాదెండ్ల



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 01)

ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని తెనాలి నుంచి ఎగుమతి చేసేందుకు రానున్న రెండు రోజుల్లో 21 వ్యాగన్లతో కూడిన ప్రత్యేక రైలును సిద్ధం చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా కొల్లిపర మండల పరిధిలోని అత్తోట, చివలూరు, దావులూరు గ్రామాల్లో ఆదివారం ఆయన పర్యటించి మాట్లాడారు. "సంక్లిష్ట పరిస్థితులు ఉన్నా.. రైతులందరి నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నాం. గోనె సంచులకు కొరత లేదు. టార్పాలిన్లు ఉచితంగా ఇస్తున్నాం. హమాలీల కొరత తీర్చడానికి ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటి వరకు రాష్ట్రంలో 11 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. రూ.2,600 కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశాం" అని మంత్రి నాదెండ్ల వెల్లడించారు.

## శ్రీకాకుళం జిల్లాలో వర్షాలు.. అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి అచ్చెన్న

(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 01)



దిత్వా తుపాను ప్రభావంతో తెల్లవారుజాము నుంచి శ్రీకాకుళం జిల్లావ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం, జలుమూరు, నరసన్నపేట, పోలాకి, ఎల్ఎన్‌పేట, హిందూపురం, జి.సిగడాం మండలాల్లో తేలికపాటి జల్లులు పడుతున్నాయి. కల్లాల్లో ఎక్కడికక్కడ ధాన్యం రాశులు ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దిత్వా తుపాను దృష్ట్యా అధికారులను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అప్రమత్తం చేశారు. ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## పోర్టులపై జగన్ కీలక వ్యాఖ్యలు

తీరప్రాంతం కేవలం భౌగోళిక సరిహద్దు మాత్రమే కాదన్న జగన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి, డిసెంబర్ 01)

ఏపీలో పోర్టుల అభివృద్ధిపై వైసీపీ అధినేత జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మన రాష్ట్రానికి ఉన్న పొడవైన తీరప్రాంతం కేవలం భౌగోళిక సరిహద్దు మాత్రమే కాదు. పోర్టుల ద్వారా జరిగే అభివృద్ధి, దాని ద్వారా జరిగే ఆర్థిక వృద్ధికి ఇంజిన్ లాంటిది" అని ఆయన ట్వీట్ చేశారు. సాక్షి టీవీలో వచ్చిన "పోర్టులతో ఏపీ గతిని... స్థితిని మార్చిన జగనన్న" అనే డాక్యుమెంటరీని షేర్ చేశారు.




## కొందరు భారతీయులకు సొంత భాషలే తెలియవు

ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ ఆవేదన

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 01)

కొంత మంది భారతీయులకు మన సొంత భాషలే తెలియవని ఆదివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆరెస్సెస్) చీఫ్ మోహన్ భాగవత్ ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ భాషలు, మాతృభాషల వినియోగం తగ్గిపోవటంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో కవి సంత్ జ్ఞానేశ్వర్ మరాఠీలో రాసిన 'శ్రీ జ్ఞానేశ్వరీ' పుస్తకాన్ని ఆంగ్ల భాషలో విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. -మిగతా 2లో

## అదానీ గ్రూప్‌లో పెట్టుబడుల్లో మా జోక్యం లేదు: నిర్మలా సీతారామన్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 01)

అదానీ గ్రూప్ కంపెనీల్లో ఎల్ఐసీ పెట్టుబడుల విషయంలో తమ జోక్యం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. తమ శాఖ తరఫున ఎలాంటి సలహాలు గానీ, ఆదేశాలు గానీ ఇవ్వలేదని స్పష్టంచేశారు. పెట్టుబడుల విషయంలో ప్రామాణిక నిర్వహణ ప్రక్రియను అనుసరించి ఎల్ఐసీనే పెట్టుబడులపై నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ మేరకు లోక్‌సభలో ఆమె లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.



అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడుల విషయంలో ఎల్ఐసీకి ఆర్థిక మంత్రిత్వశాఖ నుంచి ఆదేశాలు వచ్చాయంటూ అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్ట్ అక్టోబర్ నెలలో ఓ కథనం వెలువరించింది. దీన్ని ఎల్ఐసీ తోసిపుచ్చింది. పెట్టుబడులు అనేవి తమ సొంత నిర్ణయమని పేర్కొంది. ఈ నేపథ్యంలో పార్లమెంట్‌లో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు నిర్మలా సీతారామన్ బదులిచ్చారు. ఎల్ఐసీ పెట్టుబడులపై సొంతంగా నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఐఆర్‌డీఏఐ, ఆర్‌బీఐ, సెబీ నిబంధనలు అనుసరించి ఈ పెట్టుబడులపై ఈ నిర్ణయాలు ఉంటాయని చెప్పారు. ఎల్ఐసీ బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో లిస్టయిన టాప్-500 కంపెనీల్లో ఎల్ఐసీకి పెట్టుబడులు ఉన్నాయని నిర్మలా సీతారామన్ అన్నారు. వీటిల్లో పెద్ద పెద్ద కంపెనీల్లో పెద్దమొత్తంలో పెట్టుబడులు ఉన్నాయని పేర్కొన్నారు. 2025 సెప్టెంబర్ 30 నాటికి నిఫ్టీ 50 కంపెనీల్లో ఎల్ఐసీ పెట్టుబుల విలువ రూ.4.30 లక్షల కోట్లు అని, మొత్తం పెట్టుబడుల్లో 45.85 శాతం వాటాకు సమానమని పేర్కొన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో రూ.40,901.38 కోట్లు, ఇన్ఫోసిస్‌లో -మిగతా 2లో

# పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీ

### టీడీపీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 1) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతినెల 1వ తేదీ గ్రామ సచివాలయం సిబ్బందితో "పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతుందని దానిలో భాగంగా సోమవారం డిసెంబర్ నెలకు సంబంధించి కందుకూరు మండలం , పందలపాడు గ్రామంలో గ్రామ సచివాలయం సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోషే మాట్లాడుతూ పేదలకు సకాలంలో సంక్షేమ పథకాలు అందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉంటేనే సాధ్యపడుతుందని మోషే గుర్తుచేశారు. పెన్షన్‌లు పంపిణీ కార్యక్రమంలో గ్రామ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ చిత్తారి ఆదిలక్ష్మి , అంగన్వాడీ వర్కర్ రేపూరి శశికళ, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి వర్ల జోసఫ్ కిషోర్, బూత్ కన్వీనర్ వర్ల రాజేష్ బాబు, గోచిపాతల ఏసురత్నం, వర్ల ప్రేమనాధం, తదితరులు పాల్గొన్నారు.

## మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతిలో పాల్గొన్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 1)
ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యులు, కీర్తిశేషులు మాగుంట సుబ్బరామిరెడ్డి 30వ వర్ధంతి కార్యక్రమాన్ని ఒంగోలు లోని పివిఆర్ గ్రౌండ్స్ లో సోమవారం నిర్వహించారు. జిల్లాలోని మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్ సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఇంటూరి నాగేశ్వరరావు హాజరై సుబ్బరామిరెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను ఇంటర్మీడియట్ చదువుకునే రోజుల్లోనే, మాగుంట సుబ్బరామిరెడ్డి కందుకూరు ప్రాంతంలో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను దగ్గరగా చూశానని అన్నారు. ఆ రోజుల్లో కందుకూరు పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేదని, సుబ్బరామిరెడ్డి సొంత నిధులతో ఎన్నో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందించారని గుర్తు చేసుకున్నారు. కందుకూరు ప్రజలు ఇప్పటికీ సుబ్బరామిరెడ్డి మంచితనాన్ని చెప్పుకుంటూనే ఉన్నారని అన్నారు. కందుకూరు పట్టణంతో పాటు మండల కేంద్రాల్లో కూడా కాలేజీలు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. అలాగే సింగరాయకొండ చుట్టుపక్కల ఏర్పాటు చేసిన పరిశ్రమల ద్వారా కందుకూరు ప్రాంతంలో ఎంతోమందికి ఉపాధి కలిగిందని తెలిపారు. సుబ్బరామిరెడ్డి ఆశయాలను ప్రస్తుత ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కొనసాగిస్తున్నారని, ప్రకాశం జిల్లా అంటేనే మాగుంట కుటుంబం అన్నట్లుగా ఉంటుందని వ్యాఖ్యానించారు.

**మొదటి పేజీ తరువాయి**

# ఆ మాట చెప్పినందుకు ప్రజలు మాకు అనూహ్య మద్దతు ఇచ్చారు

ఇందులో 59 శాతం మంది మహిళలే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. పెన్షన్లను ఎన్టీఆర్ ప్రారంభించగా, తమ ప్రభుత్వం వాటిని మరింత పెంచిందని ఆయన అన్నారు.గత పాలకులు పెన్షన్‌ను కేవలం రూ.250 మాత్రమే పెంచారని, కానీ కూటమి ప్రభుత్వం ఒకేసారి రూ. 4 వేల పెన్షన్‌ను ప్రకటించి అమలు చేస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయం తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఆడబిడ్డలు కష్టపడవద్దనే ఉద్దేశంతో ఏడాదికి 3 నెలలు ఉచిత గ్యాస్ సిలిండర్‌లను అందిస్తున్నట్లు చెప్పారు. రైతులు ధాన్యం విక్రయించిన ఐదారు గంటల్లోనే డబ్బులు చెల్లిస్తున్నామని అన్నారు.స్త్రీ శక్తి ద్వారా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సదుపాయం కల్పించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటివరకు మహిళలు 25 కోట్ల ప్రయాణాలు చేశారని, దీనికి రూ.855 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని వెల్లడించారు. 16,347 మందికి డీఎస్సీ ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి రైతుకు రూ.20 వేలు ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

పీఎం కిసాన్ కింద రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.14 వేలు జమ చేశామని ఆయన అన్నారు. పంచసూత్రాల ఆధారంగా వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలనేదే ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా కార్యాచరణను చేపట్టామని, ప్రతి రైతును కలిసి అవగాహన కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.

**బాధితురాలికి భరోసా**

ఏలూరు జిల్లా, ఉంగుటూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపీనాథపట్నం గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న గుడ్ల నాగలక్ష్మికి పెన్షన్ అందించారు. తమ ఇంటికి ముఖ్యమంత్రి వస్తున్నారన్న సమాచారంతో నాగలక్ష్మి కొడుకు, కూతురు నాగపవన్, వాసవి చంద్రబాబుకు ఎదురెళ్లి స్వాగతం పలికారు. నాగపవన్, వాసవి చదువు వివరాలను గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతోన్న నాగలక్ష్మి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి, ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌కు సూచించారు. నాగలక్ష్మి కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.

# అదానీ గ్రూప్‌లో పెట్టుబడుల్లో మా జోక్యం లేదు: నిర్మలా సీతారామన్

రూ.38,846.33 కోట్లు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో రూ.31,926.89 కోట్లు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో రూ.31,664.69 కోట్లు, హిందుస్థాన్ యూనిలీవర్‌లో రూ.30,133 కోట్లు చొప్పున పెట్టుబడులు ఉన్నాయని తెలిపారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు అత్యధికంగా రూ.49,149.14 కోట్లు డెట్ రూపంలో ఇచ్చిందని పేర్కొన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు రూ.14,012.34 కోట్లు, ఐసీఐసీఐ బ్యాంక్‌కు రూ.13,435 కోట్లు, శ్రీరామ్ ఫైనాన్స్ రూ.11,075 కోట్లు, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్‌కు రూ.9625.77 కోట్లు చొప్పున రుణాలు ఇచ్చిందని తెలిపారు.

అదానీ గ్రూప్ కంపెనీల్లో అత్యధికంగా అదానీ టోటల్ గ్యాస్‌లో రూ.8,646.82 కోట్లు పెట్టుబడులు ఉన్నాయని నిర్మలా సీతారామన్ చెప్పారు. ఎల్ఐసీఈ పెట్టుబడుల్లో ఈ కంపెనీ 25వ స్థానంలో ఉందన్నారు. అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో రూ.8,470.60 కోట్లు (27వ స్థానం), అంబుజా సిమెంట్స్ రూ.5,787.73 కోట్లు (40వ స్థానం), ఏపీ సెజ్ రూ.5,681.10 కోట్లు (43వ స్థానం), అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ రూ.3729.68 కోట్లు (65వ స్థానం), అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ 3,486.10 (71వ స్థానం), ఏసీసీలో రూ.2,856.82 కోట్లు (81వ స్థానం) పెట్టుబడులు ఉన్నాయని పేర్కొన్నారు. రూ.41 లక్షల కోట్ల మేర ఆస్తులతో దేశంలోనే అతిపెద్ద సంస్థాగత మదుపరిగా ఎల్ఐసీ ఉందని పేర్కొన్నారు. వివిధ కంపెనీల్లో రూ.15.6 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు ఉన్నాయని తెలిపారు. ఎల్ఐసీ ప్రభుత్వ బాండ్లలోనూ, కార్పొరేట్ బాండ్లలోనూ పెట్టుబడులు పెడుతూ ఉంటుందని నిర్మలా సీతారామన్ వివరించారు.

# డ్రామాలొద్దు.. టిప్స్ ఇస్తా రండి

"ఈ పార్లమెంట్ సమావేశాల్లో అన్ని అంశాలపై చర్చలు సానుకూలంగా జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలని చట్టసభ సభ్యులను విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి. చట్టసభల్లో డ్రామాలు వద్దు. సానుకూల వాతావరణంలో చర్చలు జరగాలి. నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలకు అడ్డుతగలవద్దని కోరుతున్నాను. విపక్షాలు ఓటమి నిరాశను అధిగమించాలి. అవి తమ బాధ్యతను నిర్వర్తించాలి. బలమైన అంశాలను లేవనెత్తాలి" అని మోదీ సూచించారు."గత పదేళ్లుగా ప్రతిపక్షాలు ఆడుతున్న ఆట దేశ ప్రజలకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారు తమ వ్యూహాన్ని మార్చుకోవాలి. వారికి కొన్ని టిప్స్ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అని ప్రధాని విపక్షాలకు చురకలంటించారు. జీఎస్టీ సంస్కరణల తర్వాత ప్రజలు సంతోషంగా ఉన్నారని మోదీ ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని వెల్లడించారు. వికసిత్ భారత్ లక్ష్యం సాధించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈసారి పార్లమెంట్ సెషన్ కూడా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బాటలు పరుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# దేవ్‌జీని కోర్టులో ప్రవేశపెట్టేలా చూడండి.. పవన్ కల్యాణ్‌కు మావోయిస్టు నేత కుటుంబం విజ్ఞప్తి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 01)
మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి, అగ్రనేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీని కోర్టులో హాజరుపరచాలని కోరుతూ ఆయన కుటుంబ సభ్యులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దేవ్‌జీ తమ్ముడి కుమార్తె సుమ 'ఎక్స్' వేదికగా పవన్‌కు ఒక బహిరంగ లేఖను పోస్ట్ చేశారు. "మా పెద్దనాన్న దేవ్‌జీ పోలీసుల కస్టడీలో ఉన్నారంటూ వార్తలు వస్తున్నాయి. ఈ సమాచారం నిజమో కాదో తెలియక మా కుటుంబం తీవ్ర ఆందోళనకు గురవుతోంది. ఒకవేళ ఈ వార్తలు నిజమైతే, దయచేసి ఆయనను కోర్టులో హాజరుపరిచేలా చూడండి లేదా లొంగిపోవడానికి అవకాశం ఇవ్వండి" అని సుమ తన లేఖలో అభ్యర్థించారు. జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన తమ కుటుంబం గత 40 ఏళ్లుగా ఆయన కోసం ఎదురుచూస్తూనే ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు."మీపై మాకు చాలా నమ్మకం ఉంది. ఒక అభిమానిగా, జనసేన పార్టీ కార్యకర్తగా మిమ్మల్ని చేతులెత్తి వేడుకుంటున్నాను. మా కుటుంబానికి మీరు తప్పకుండా న్యాయం చేస్తారని విశ్వసిస్తున్నాం" అంటూ పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి సుమ తన లేఖలో పేర్కొన్నారు. దేవ్‌జీ ఆచూకీపై నెలకొన్న ఉత్కంఠ నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యుల అభ్యర్థన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# విశాఖలో గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం

వేగంతో గాలులు వీచినా తట్టుకోగలదు. గ్లాస్ బ్రిడ్జ్ పైకి ఒకేసారి 40 మంది ఎక్కవచ్చు.

ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ... పర్యాటకానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. విశాఖను పర్యాటక రాజధానిగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా తట్టుకుని నిలబడేలా గ్లాస్ బ్రిడ్జిని నిర్మించామని తెలిపారు. కైలాసగిరిపై త్వరలోనే త్రిశూల్ ప్రాజెక్టును కూడా అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు.

# కొందరు భారతీయులకు సొంత భాషలే తెలియవు

'భాషా వారసత్వం క్షీణిస్తుండటంపై సమాజం ఆత్మపరిశీలన చేసుకోవాలి. గతంలో సంస్కృతంలోనే విద్యా బోధన, సంభాషణ జరిగేది. కానీ ప్రస్తుతం పిల్లలు తమ మాతృభాషలో కూడా సరైన పదాలు తెలియక ఇంగ్లిష్ మిశ్రితంగా మాట్లాడుతున్నారు. దీనికి ఇంగ్లీష్ మీడియం కారణం కాదు, మనమే భారతీయ భాషలు మాట్లాడానికి వెనకాడుతున్నాం. మన భాషను ఇంట్లో సరైన విధంగా ఉపయోగిస్తే పరిస్థితి మెరుగుపడుతుంది' అని భాగవత్ పేర్కొన్నారు.

# పేదల సంక్షేమమే లక్ష్యం

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, డిసెంబర్ 1)
పేదల సంక్షేమమే లక్ష్యంతో ప్రతి నెలా ఖచ్చితంగా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల ను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం టంగుటూరు మండలంలోని మల్లవరప్పాడు పంచాయతీ పరిధిలోని శివపురం గ్రామంలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్దిదారులకు మంత్రి స్వామి ఫించన్ నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికినీ ఎన్నికల మ్యానిఫెస్టులో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో ప్రతి నెలా ఖచ్చితంగా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. శివపురం గ్రామా పరిధిలో 69 మందికి రూ.2.86 లక్షలు ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో 2,83,200 మందికి ప్రతి నెలా రూ.124.74 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తుండగా, రాష్ట్రంలో సుమారు 63 లక్షల మంది పేదలకు రూ.2,722 కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు మంత్రి వివరించారు. ఇంతకు ముందు 3వేల రూపాయలు ఉన్న పెన్షన్ ని 4వేల రూపాయలకు పెంచడంతో పాటు ఇచ్చిన హామీ మేరకు మూడు నెలల బకాయిలు కలిపి మొత్తం 7,000 రూపాయల పెన్షన్ గత సంవత్సరం జులై నెలలో ఇవ్వడం జరిగిందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు 3 వేల నుండి 6 వేల రూపాయలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి 5 వేల నుండి 10 వేల రూపాయలకు, పక్షవాతం వంటి వ్యాధులతో బాధపడుతూ మంచం మీద నుండి లేవలేని పరిస్థితిలో ఉన్నవారికి 5 వేల నుండి 15 వేల రూపాయలకు పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. ప్రతి నెలా ఖచ్చితంగా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల ను పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. గత ప్రభుత్వం రెండు వేల రూపాయల పెన్షన్ ను 3 వేల రూపాయలకు పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఇప్పటికే రెండు విడతల్లో 7 వేల రూపాయల వంతున 14 వేల రూపాయలను రైతుల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. మరో విడత 6 వేల రూపాయలు ఫిబ్రవరి నెలలో ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో మూసివేసిన అన్నా క్యాంటిన్లను తిరిగి తెరిపించడం తో పాటు పేదలకు 5 రూపాయలకే టిఫిన్, భోజనం ను అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి గ్రామంలో సైడు కాలువలను అభివృద్ధి చేస్తూ భూగర్భ జలాలు పెరిగేలా మ్యాజిక్ డ్రెయిన్స్ నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, ఈ గ్రామంలో కూడా మ్యాజిక డ్రెయిన్స్ చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఈ గ్రామానికి, మల్లవరప్పాడు గ్రామానికి తాగునీటి పథకాలకు 10 లక్షల రూపాయలు వంతున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కొత్తగా ఇళ్ళు నిర్మించుకునే పేదవారికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అలాగే పేదవారి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్, ఒంగోలు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ వెంకట్రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఓ దేవసేన కుమారి, సచివాలయ ఉద్యోగులు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# జాఫ్లాపురంకు బస్సు సౌకర్యం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 1)
సోమవారం పొదిలి నుండి పోతవరం, కంబాలపాడు, జాఫ్లాపురం, రూట్‌లో విద్యార్థులకొరకు బస్సు సౌకర్యం కల్పించారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్ట్నర్షిప్) ఆంధ్రప్రదేశ్ పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగంగా దత్తత తీసుకున్న గ్రామాల పర్యటనలో "జాఫ్లాపురం" వెళ్ళినప్పుడు అక్కడి కంబాలపాడు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు పాఠశాలకు వెళ్ళుటకు ఇబ్బందులు, కష్టాలు తెలియజేసి బస్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆమె వెంటనే ఈ సమస్యను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దృష్టికి తీసుకొనివెళ్ళి వారి సహకారంతో పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ శంకరరావు సోమవారం జాఫ్లాపురం నందు బస్ సర్వీస్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. గ్రామ ప్రజలు ఆనందంతో బస్ కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి పొదిలి మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాషా, టిడిపి నాయకులు కల్లూరి రవి కుమార్‌రెడ్డి, అంకాలమ్మ దేవస్థానం అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు నేలటూరి దిబ్బారెడ్డి, జనసేన పార్టీ యూత్ నాయకులు జి భార్గవ నాయుడు, సింగంశెట్టి లక్ష్మీ నారాయణ, బిజెపి పొదిలి పట్టణ మైనారిటీ నాయకుడు ఎస్కే భాష, నూతక్కి నాగేశ్వరరావు, సీహెచ్ శ్రీనివాసులు, జాఫ్లాపురం మహిళలు, తదితరులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. మారుమూలన చిన్న ట్రైబల్ గ్రామానికి బస్ సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, బెల్లంకొండ విజయలక్ష్మి, ఆర్టీసీ డీఎం శంకరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.




**రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు పొందిన కనిగిరి ఐసీటీసీ సెంటర్** 4

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పంట నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 1)
దిత్వా తుఫాను కారణంగా ఏ రైతు పంట నష్టపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ వ్యవసాయ శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణా సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించారు. దిత్వా తుఫాను నేపథ్యంలో వివిధ పంటల్లో నష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జిల్లాలోని 12 మండలాల్లో వరి కోత దశలో ఉందన్నారు. దిత్వా తుఫాను కారణంగా వరి కోత నిలుపుదల చేయాలని ఆయన అన్నారు. జిల్లాలో లక్ష ఎకరాల్లో వరి కోత దశలో ఉందని, ప్రస్తుత పరిస్థితులను రైతులకు తెలియజేసి వారికి అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. కొన్ని మండలాల్లో వరి కోత పూర్తయి ఆరబెట్టే దశలో ఉందన్నారు. వాటిని టార్పాల్ పట్టలు కప్పి రక్షించుకోవాలన్నారు. టార్పాల్ పట్టలు ప్రతి వరి కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. జిల్లాలోని 167 వరి కొనుగోలు కేంద్రాలలో 85 కేంద్రాలలో వరి కొనుగోలు జరుగుతుందని ఆయన అన్నారు. టార్పాల్ పట్టలు ఎవరికి అవసరం ఉంటుందో (తరువాయి 4లో...)



# దయచేసి ఎంగిలి మెతుకులైన ఇటు విసరండీ చంద్రబాబు

**వెలిగొండ పార్ట్ 1 సాయం మరిచి, ప్రకాశంను ముంచి కూటమి ప్రభుత్వ వికృత రాజకీయ క్రీడ**

**యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ?**



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, డిసెంబర్ 1)**
దయచేసి ఎంగిలి మెతుకులైనా ఇటు విసరండి చంద్రబాబు అంటూ యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోమవారం తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అమరావతిలో 10,500 ఎకరాలకు వరదముంపు తగ్గించడానికి చేస్తున్న ఖర్చు రూ.3,790 కోట్లు. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలో 4.50 లక్షల ఎకరాలకు సాగు నీరు, 25 లక్షల మందికి త్రాగునీరు కోసం కట్టే "వెలిగొండ" కోసం కావాల్సింది రూ.1400 కోట్లు. ఆంధ్రప్రదేశ్‌లో నైరుతి, ఈశాన్య రుతుపవనాల ప్రభావం అత్యల్పంగా ఉండే ప్రాంతం ప్రకాశం జిల్లా. రాష్ట్రమంతా మిగులు వర్షపాతం నమోదై, ప్రధాన నదులు వరదలతో పొంగిన సమయంలో కూడా ప్రకాశం జిల్లాలోని అనేక ప్రాంతాల్లో తాగునీటికి కూడా ట్యాంకర్లపై ఆధారపడాల్సి ఉంటుంది. మండు వేసవిలోనే కాకుండా ఏడాది పొడవునా తాగునీటిని ట్యాంకర్ల ద్వారా పంపిణీ చేయాల్సిందే. ప్రకాశం జిల్లా మెట్ట ప్రాంతంతో పాటుగా నెల్లూరు, కడప జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తాగు, సాగు నీటి సమస్యలు తీర్చేందుకు కృష్ణా జలాల వినియోగం గురించి అనేక దశాబ్దాలు పాటు చర్చలు సాగాయి. చివరకు వెలిగొండ టన్నెల్ ద్వారా కృష్ణా నది బ్యాక్ వాటర్ తరలించేందుకు 1980ల నుంచి టన్నెళ్ల నిర్మాణం ప్రతిపాదనలు ఉన్నాయి. 1991లో మొదటిసారి కృష్ణా వరద జలాలను శ్రీశైలం రిజర్వాయర్ నుండి నల్లమల కొండ ప్రాంతానికి టన్నెల్ ద్వారా తీసుకురావాలని నిర్ణయం జరిగింది. 1994లో సమగ్ర ప్రాజెక్ట్ నివేదికను సిద్ధం చేస్తే పనులు ప్రారభించాల్సిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పక్కన పెట్టేసింది. 1996 మార్చి5న చంద్రబాబు తొలిసారిగా వెలిగొండ ప్రాజెక్టు కోసం శంకుస్థాపన చేసి వదిలేసాడు. కాగ్ రిపోర్ట్ 4-2023, పేజీలు 15-22 చూస్తే చంద్రబాబు చేసిన ఘోరం ఏంటో తెలుస్తుంది. కేవలం రూ.980 కోట్లు పదేళ్ల హయాంలో బాబు కేటాయించి ఉండుంటే వెలిగొండ పూర్తయ్యి 20 ఏళ్ళు అయ్యి ఉండేది. టన్నెల్ పనులు, ఫిడర్ కాలువ గాని, డిస్ట్రిబ్యూటరి కాలువల సంగతి పక్కన పెట్టండి కనీసం సైట్ క్లియరెన్స్, అటవీ అనుమతులు, వన్యాప్రాణ సంరక్షణ అనుమతులు ఏవి కూడా బాబు సాధించలేదు. పైగా 10 ఏళ్ళు కూడా టీడీపీ కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామి. 2004లో అధికారంలోకి వచ్చిన వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం జలయజ్ఞంలో భాగంగా పూల వెంకట సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పనులు చేయాలని అనుకుంది. 2004 అక్టోబరు 27న వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ఈ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేశారు. ఇది ప్రాజెక్టుకు చేసిన నిజమైన శంకుస్థాపన. శ్రీశైలం జలాశయం వద్ద ఏటా సగటున 45 రోజులు వరద ప్రవాహం అంచనాతో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకున్నారు. మిగులు జలాల్లో 43.5 టీఎంసీల నీటిని కొల్లం వాగు ద్వారా రెండు సొరంగ మార్గాలకు మళ్లించి, అక్కడి నుంచి వరద కాలవ ద్వారా నల్లమల శ్రేణుల సమీపంలో సుంకేశుల, గొట్టిపడియ, కాకర్ల వద్ద జలాశయం నిర్మించి నిల్వచేసి తద్వారా నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న ప్రాంతాలకు సాగు, తాగు నీటి అవసరాలు తీర్చాలని వైయస్సార్ గారు అనుకున్నారు. అన్ని అనుమతులు సాధించడమే కాకుండా రెండు టన్నెల్ పనులను వైయస్సార్ గారు ప్రారంభించారు, వెలిగొండ ప్రాజెక్టులో పునరావాసం కల్పించాల్సిన గ్రామాలు 11 ఉన్నాయి. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో డ్యామ్ నిర్మాణానికి ఆటంకం కలగకుండా నిర్వాసిత గ్రామాల రైతులకు ఎకరానికి రూ. లక్ష చొప్పున పరిహారం అందించారు. వారి కోసం 8 కాలనీల నిర్మాణాలకు ఏర్పాట్లు చేశారు. భూములు చదును చేసి, మౌలిక సదుపాయాలు కల్పించారు. విద్యుత్, మంచినీరు, డ్రెయిన్లు, రోడ్లు వంటివి పూర్తి చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన 2014 నాటికే 5 ప్రధాన కాలువలు 80% పూర్తి చేసి, 3 ఆనకట్టల్ని నిర్మించారు.

పశ్చిమ ప్రకాశంను సస్యాశ్యామలం చేస్తానని 2014-19 మధ్య ఐదు సార్లు ప్రకాశం జిల్లాకు వచ్చి కూడా చంద్రబాబు ఒక్క టన్నెల్ పని కూడా పూర్తి చేయలేదు. 2018 జూన్ నెలలో జిల్లాకు వచ్చిన చంద్రబాబు 2019 సంక్రాంతికి నీళ్లు విడుదల చేస్తామని ప్రకటించి ఆ తర్వాత ముంచి వెళ్ళాడు. 2004-08 మధ్య కాలంలో వైయస్సార్ గారు రూ.8వేల కోట్లు కేటాయించి రూ.5 వేల కోట్లకు పైగా ఖర్చు చేసారు,

4



# భక్తుల కోర్కెలు తీర్చే మహిమ గల తల్లి వల్లూరమ్మ

**ధర్మకర్తల మండలి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి**

**రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై వల్లూరమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి**

**వల్లూరమ్మ తల్లి కరుణ, ఆశీర్వాదంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి**

**వల్లూరమ్మ ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి స్వామి**

(తరువాయి 4లో...)

**రాష్ట్ర మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్**

# దాతృత్వ గుణం, అభివృద్ధి, సంక్షేమంతో విశేష సేవలు అందించిన స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 1)**
దాతృత్వ గుణం, అభివృద్ధి,సంక్షేమంతో స్వర్గీయ మాగుంట సుబ్బరామ రెడ్డి ప్రకాశం జిల్లాకు విశేష సేవలు అందించారు అని రాష్ట్ర మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్ అన్నారు.దివంగత పార్లమెంట్ సభ్యులు మాగుంట సుబ్బరామ రెడ్డి 30వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఒంగోలు పీవీఆర్ బాలుర గ్రౌండ్ వేదికగా జరిగిన సంస్మరణ,అన్న సంతర్పణ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, వారి తనయులు మాగుంట రాఘవరెడ్డి, నికిల్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం సుబ్బరామరెడ్డి, పార్వతమ్మ, రత్నం చిత్ర పటాలకు పూలమాలలు వేసి అతిథులు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు అధ్యక్షత వహించారు. మాగుంట కుటుంబంతో దామచర్ల కుటుంబానికి మంచి సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు. సుబ్బరామరెడ్డి మరణ అనంతరం నేటికి 30 ఏళ్లు గడుస్తున్న ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మాగుంట శ్రీనివాసులురెడ్డి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని అన్నారు. 30ఏళ్లుగా జిల్లాలో సేవలు అందిస్తున్న మాగుంట కుటుంబం రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజబాబు అన్నారు. కందుకూరు ప్రాంతంలో ఉన్న త్రాగునీటి ఇబ్బందిని తీర్చిన మహోన్నత వ్యక్తి సుబ్బరామరెడ్డి అని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పెరల్ డిస్టలరీ ఏర్పాటు చేసిన కందుకూరు ప్రాంత ప్రజలకు ఉపాధిని కల్పించారు అని తెలిపారు. కనిగిరి ప్రాంతానికి రైలు మార్గం అవసరం గుర్తించి అప్పట్లోనే మాగుంట సుబ్బరామరెడ్డి (తరువాయి 4లో...)





## పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**టిఎన్‌టిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 1)**

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశానుసారం స్థానిక 35వ డివిజన్ నందు టిఎన్‌టిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు ఆధ్వర్యంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ప్రతి నెలా ఒకటో తేదీని పెన్షన్ రూ.4,000లు రావడంతో సమాజంలో గౌరవంగా బ్రతుకుతున్నామని, అలాగే మందులకు, తమ అవసరాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని పెన్షన్ లబ్ధిదారులు ఆనందం వ్యక్తపరిచారు. అలాగే నారా చంద్రబాబు నాయుడు, ఈ కూటమి ప్రభుత్వానికి అండగా ఉంటామని పెన్షన్ లబ్ధిదారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ కామరాజుగడ్డ కుసుమ కుమారి, డివిజన్ అధ్యక్షులు ఎస్‌ఏటి రాజేష్, సెక్షన్ కన్వీనర్ మలిపెద్ది నాగేశ్వరరావు, కే ఎస్ ఎస్ సభ్యులు మారెళ్ళ నాగలింగేశ్వరరావు, మారుతి, టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ ప్రియాంక వాణి, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

## 15వ డివిజన్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 1)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ లు సోమవారం ఉదయం 15వ డివిజన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



ఒంగోలు నగరపాలక కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ, డివిజన్ కార్పొరేటర్ చింతపల్లి గోపీచంద్ ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర టౌన్ సెక్రటరీ యాలటూరి రవి, నియోజకవర్గ బీసీ సెల్ జనరల్ సెక్రటరీ యాసరపు ఏడుకొండలు, యాలటూరి వేణు, యాలటూరి శ్రీను, బూత్ ఇంచార్జ్‌లు ముప్వల పోతురాజు, లక్కవరపు అరుణ, షేక్ సిద్ధిక్ (బబ్లు), రాంనగర్, అన్నవరప్పాడు సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కమీషనర్ అన్నవరప్పాడు పార్క్‌ని సందర్శించడంతో డివిజన్ అధ్యక్షులు ఆదినారాయణ కమిషనర్‌ని పార్క్‌కి కావల్సిన మౌలిక వసతులు ఏర్పాటు చేయించాలని కోరారు.

## టిడిపి కార్యకర్త భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 1)**

మండలంలోని ఉలవపాడు పంచాయతీకి చెందిన టిడిపి కార్యకర్త సన్నిబోయిన బ్రహ్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ఉదయం బ్రహ్మయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బ్రహ్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ధైర్యం చెబుతూ, టిడిపి పార్టీ ఎల్లప్పుడూ మీ కుటుంబానికి అండగా ఉంటుంది అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, ఉలవపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరుతోటి గిరిబాబు, పార్టీ నాయకులు అమ్మనబ్రోలు రమేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# దాతృత్వ గుణం, అభివృద్ధి, సంక్షేమంతో విశేష సేవలు అందించిన స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి









అందుకు రూపకర్త చేశారు అని గుర్తు చేశారు. ఆయన ముందు చూపు వలనే నేడు కనిగిరికి రైలు మార్గం వచ్చిందని అన్నారు. రాజకీయాల్లోనే కాకుండా సామాజిక సేవలో ఉన్న వ్యక్తి సుబ్బరామన్న అని ఎర్రగొండ పాలెం సమన్వయకర్త ఎరిక్షన్ బాబు తెలిపారు. ప్రజాసేవ పరమవదనంగా పని చేసిన మహనీయులు సుబ్బరామరెడ్డి అని కొనియాడారు. ప్రజా సేవలో ఉన్న మాగుంట కుటుంబం నుంచి ఎంత చెప్పిన తక్కువే అని ఉడా చైర్మన్ షేక్ రియాజ్ అన్నారు. జిల్లా ప్రజల మన్నలను పొందిన ఏకైక కుటుంబం మాగుంట కుటుంబం అని జిల్లా ప్రజలు అందరూ వారికి తోడ్పాటుగా ఉండాలని కోరారు. విద్య, వైద్యం తోపాటు అభివృద్ధి నీ కోరుకునే కుటుంబం మాగుంట కుటుంబం అని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. రాజకీయంతో పాటు ప్రజా క్షేత్రంలో ఎంతోమందికి సుబ్బరామ రెడ్డి ఆదర్శంగా నిలిచారని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. ప్రజా సేవలో ఉన్న మాగుంట కుటుంబాన్ని ప్రజలందరూ ఆదరించాలి అని పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య అన్నారు. కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నుకసాని బాలాజీ, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, దర్శి ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీ, నగర మేయర్ గంగాడ సుజాత, ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, కందుల రామిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, సింగరాజు రాంబాబు, మంత్రి శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గెం శ్రీనివాసరావు, టివి శ్రీరామమూర్తి, తాతా ప్రసాద్, అయినబత్తిన ఘనశ్యామ్, కుప్ప రంగసాయి, బెల్లం సత్యం, ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కూచిపూడి శరత్ బాబు, కృష్ణారెడ్డి, నగర డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, సరస్వతి కళాశాల చైర్మన్ రమణరెడ్డి, టిడిపి నగర అధ్యక్షులు బండారు మదన్‌తో పాటు కూటమి నాయకులు, మాగుంట అభిమానులు పాల్గొన్నారు.

# భక్తుల కోర్కెలు తీర్చే మహిమ గల తల్లి వల్లూరమ్మ



**(షణ్ముఖ వెలుగు, కొండపి, డిసెంబర్ 1)**

భక్తుల కోర్కెలు తీర్చే మహిమ గల తల్లి వల్లూరమ్మ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం టంగుటూరు మండలం వల్లూరులో వల్లూరమ్మ తల్లి దేవాలయంలో జరిగిన ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఉడా చైర్మన్ షేక్ రియాజ్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ భక్తుల కోర్కెలు తీర్చే మహిమ గల తల్లి వల్లూరమ్మ, ఈ ప్రాంతంలో కొన్ని వందల సంవత్సరాల భక్తుల పూజలందుకుంటూ, ప్రజలను, పశుసంపదను వ్యాధిబాధల నుండి, దుష్టశక్తుల నుండి కాపాడే చల్లనితల్లిగా వల్లూరమ్మ తల్లి విరాజిల్లుతోంది. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వల్లూరమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి. వల్లూరమ్మ తల్లి కరుణ, ఆశీర్వాదంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎల్లప్పుడు సుభిక్షంగా ఉండాలని మంత్రి స్వామి అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ధర్మకర్తల మండలి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆలయ ఈఓ రమేష్ పాలక మండలి సభ్యులచే ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పంట నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

వారికి మాత్రమే అందజేయాలని, ఎవరు అడిగితే వారికి ఇవ్వవద్దని ఆయన అన్నారు. వరి ధాన్యం ఎండబెట్టే దశలో ఉంటే అవి మొలకెత్తకుండా ఉప్పు నీటితో పిచికారి చేయాలన్నారు. రైతులకు ఈ విషయమై అవగాహన కల్పించాలన్నారు. రైతు సేవా కేంద్రాలతో పాటు మరికొన్నిచోట్ల వరి నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆ కేంద్రాల వివరాలను రైతులకు తెలియజేయాలన్నారు. రైతులు తప్పని పరిస్థితుల్లో ధాన్యం నూర్పు చేసి ఈ కేంద్రాలలో నిలువ చేసుకోవచ్చు అన్నారు. ఈరోజు రేపు పరిస్థితులు ఇదేవిధంగా కొనసాగే పరిస్థితి ఉందన్నారు. గోనె సంచుల సరఫరా కొరకు జిల్లా సివిల్ సప్లై అధికారులకు తెలియజేయాలన్నారు. గోనెసంచులు అధికంగా ఉంటే అవి రైతులకు అందజేయడానికి అవకాశం ఉంటుందన్నారు. గోని సంచులు షెడ్యూలింగ్ ఇచ్చిన ప్రకారం అందజేయాలన్నారు. ఎ రైతు వరి కోత కోశారో ఆ రైతుకే టార్పాలిని పట్టలు అందజేయాలన్నారు. 60 హెక్టార్లలో వరి కోతకు సిద్ధంగా ఉందని, దానిని కోయకుండా జాగ్రత్తలు వహించాలని,ఆయన అధికారులకు సూచించారు. ప్రతి వరి కొనుగోలు కేంద్రంలో రైతులకు అవగాహన కల్పించాలని, వచ్చిన ధాన్యమును ఎప్పటికప్పుడు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి వరి కొనుగోలు కేంద్రంలో టార్పాల్ పట్టలు సిద్ధంగా ఉంచాలని, కావలసిన టార్పాల్ పట్టల కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు. టార్పాలిన్ పట్టులను జిల్లా నిధుల నుండి కొనుగోలు చేయటమైనదని, వాటిని ప్రతి కేంద్రంలో జాగ్రత్తగా ఉంచుకోవాలని, అవసరం మేరకు వాటిని వాడుకోవాలని, దీని కొరకు ఒక రిజిస్టర్ ప్రత్యేకంగా నిర్వహించాలని ఆయన అన్నారు. టార్పాలిన్ పట్టాలను రైతులకు అందజేసి మరలా వాటిని కేంద్రాలకు తిరిగి అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వ్యవసాయ అధికారులకు సూచించారు. వర్షపు నీటిని ఎప్పటికప్పుడు డ్రైనేజీలు ద్వారా ప్రవహించేందుకు కాలులను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. పంటలోని నీటిని దిగువకు పంపే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. రైతులతో కూడిన ఒక వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేయాలని, రైతులు వారి సమస్యలను వాట్సప్లో పెట్టే విధంగా వారికి అవగాహన కల్పించాలని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. తుఫాను కారణంగా రైతులు ఎక్కడ నష్టపోకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలన్నారు. మండల స్థాయిలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ చేసిన పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు కాలేషా



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 1)**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల 1వ తేదీన చేపట్టే పెన్షన్ పంపిణీని సోమవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పొదిలి 222వ బూత్ నందు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేషా అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరిగి లబ్ధిదారులకు స్వయంగా సచివాలయ సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కో కన్వీనర్ పి ఖాదర్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# దయచేసి ఎంగిలి మెతుకులైన ఇటు విసరండీ చంద్రబాబు

అయన అకాల మరణం తరువాత ప్రాజెక్టు నెమ్మదించింది, బాబు వచ్చాక మిగిలిన పనులను టీడీపీ నేత సీఎం రమేష్‌కి నామినేషన్ పద్దతిలో కేటాయించి పనులను అటకెక్కించారు. వెలిగొండ రెండు టన్నెల్ పొడవు సుమారుగా 38 కేఎం ఉంటే చంద్రబాబు 16 ఏళ్ళ కాలంలో తవ్వింది 4కేఎం మాత్రమే అంటే నమ్ముతారా?

వెలిగొండ పార్ట్-2

వైయస్ జగన్ అధికారంలోకి వచ్చాక కోవిడ్ మహమ్మారి ఉన్న కూడా మొదటి టన్నెల్ లో మిగిలిన 5.22 కి.మీమేర తవ్వకం, రెండవ టన్నెల్ లో 10.04 కి.మీ మేర పూర్తిగా తవ్వకాలు పూర్తిచేసి జాతికి అంకితం చేసారు. ప్రాజెక్టు పరిధిలో 11 గ్రామాల ప్రజలకు మొత్తం 7,270 కుటుంబాలకు పునరావాస ప్రక్రియ పూర్తి చేస్తే పశ్చిమ ప్రకాశంకు కృష్ణా నీరు తీసుకురావచ్చు అందుకు గాను కేవలం రూ.1400 కోట్లు ఖర్చు చేస్తే చాలు. కానీ చంద్రబాబు ప్రకాశం కష్టాలను గాలికి వదిలేసి అర్భాటాపు ప్రకటనలతో 20 నెలల నుండి కాలక్షేపం చేయడం చూస్తే బాధేస్తుంది. ఫ్లోరైడ్ రక్కసితో పోరాడి అలసిన గొంతులు అమృతధారలతో తడవలనే కోరిక ఎప్పుడు తీరుతుందో తెలియడం లేదు, అసలు పూర్తవుతుందా లేదా అన్న ప్రశ్నల నుంచి సమాధానంగా తల్లి కృష్ణమ్మ బిరబిరా పరుగులు పెట్టించాలనుకున్న తండ్రికొడుకుల కల తీరుతుందో లేదో అర్థం కావడం లేదు. ప్రకాశం కరువును తగ్గించి, “కనిగిరి కనకపట్నం” కలను ఇలగా తీర్చుకుంటామో లేదో తెలియడం లేదు. అమరావతిలో వరద నీరు ఎత్తిపోయడానికి చంద్రబాబు చేసే ఖర్చులో పావలా వంతు మాకు ఖర్చు చేస్తే త్రాగునీరు వస్తాయని విషయాన్నీ చంద్రబాబు గారికి ఎవరైనా తెలియజేస్తే బాగుంటుంది.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు పొందిన కనిగిరి ఐసీటీసీ సెంటర్

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, డిశంబర్ 1)**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కనిగిరి ఐసీటీసీ కేంద్రం రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఐసీటీసీ అవార్డుకు ఎంపికైంది. ఈ సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు సోమవారం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ గిరీష చేతుల మీదుగా కనిగిరి ఐసిటీసీ సెంటర్ కౌన్సిలర్ పాలడుగు శ్రీనివాసులు, ల్యాబ్ టెక్నీషియన్ మల్లికార్జున్‌రెడ్డి అవార్డు అందుకున్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనలు తమకు ఈ అవార్డు వచ్చేందుకు దోహదపడిందని అవార్డు పొందిన శ్రీనివాసులు, మల్లికార్జునరెడ్డి అన్నారు.

# అవగాహన కార్యక్రమాలతోనే హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన

## జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్ గౌడ్










(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 1)

అవగాహన కార్యక్రమాలతోనే హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలించడం సాధ్యమవుతుందని విద్యార్థి దశ నుంచే హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని, వారి పట్ల వివక్షత చూపించకూడదని బాపట్ల జిల్లా రెవిన్యూ ఆఫీసర్ గంగాధర్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ ఎయిడ్స్ దినం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ బాపట్ల జిల్లా వైద్యారోగ్య శాఖ, బాపట్ల జిల్లా లెప్రసీ, టి బి, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం దిశ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో ముందుగా నర్సింగ్ కళాశాల అగ్రికల్చరల్ కాలేజీ విద్యార్థినిలతో ఆశా వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ స్వచ్ఛంద సంస్థల మహిళలతో నగరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి అవగాహన ర్యాలీని ముందుగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కే విజయమ్మ ప్రారంభించారు. ఈ ర్యాలీ బాపట్ల పాత బస్టాండ్ సెంటర్ వరకు చేరుకుని అక్కడ మానవహారం ఏర్పాటు చేన్నారు. అనంతరం స్థానిక అంబేద్కర్ భవనంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే విజయమ్మ మాట్లాడుతూ హెచ్ఐవి బాధితులు కొరకు ప్రభుత్వ వైద్యశాలలో వారికి అందిస్తున్నటువంటి ఐసీటీసీ, ఏఆర్టి సేవలు గురించి క్షేత్రస్థాయి వరకు ప్రతి హెచ్ఐవి బాధితులకు తెలియజేయాలన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడుకున్నట్లయితే వారు ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉందన్నారు. హెచ్ఐవి భాధిత కుటుంబాలకు, ప్రతి ప్రభుత్వ పథకం చేరువ అయ్యే విధంగా చూడాలని, హెచ్ఐవి భాధిత గర్భిణీ స్త్రీలు, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు రక్త పరీక్షలు చేయించుకుంటూ, పుట్టబోయే బిడ్డకు వ్యాధి సోకకుండా ఉండే విధంగా వైద్యులు సూచనలు సలహాలు తీసుకుంటూ ఉంటూ ఉంటే హెచ్ఐవి పుట్టే బిడ్డకు సోకకుండా ఉంటుందని పేర్కొన్నారు. బాపట్ల జిల్లా లెప్రసీ టిబి, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ వి సోమల నాయక్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలో ఎయిడ్స్ బాధితుల సంఖ్యలో రెండో స్థానంలో ఉందన్నారు. అదేన విధంగా రాష్ట్రం దేశంలో రెండో స్థానంలో ఉందని, ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు.

దీనిని సమూలంగా నిర్మూలించాలంటే యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సురక్షితమైన లైంగిక అలవాట్లు కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరికి హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన చట్టం 2017 పైన అవగాహన కలిగి ఉండాలని హెచ్ఐవి ఎయిడ్స్ జాతీయ టోల్ ఫ్రీ 1097 ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య రంగంలో స్వచ్ఛంద సంస్థ రంగంలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన కొరకు విశేష కృషి కనబరిచిన వైద్య అధికారులకు, ఐసిటిసి, ఏఆర్టి, కౌన్సిలర్లకు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ప్రశంసా పత్రం మెమంటోలను అధికారులచే అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ రత్న మన్మోహన్, క్లినికల్ సర్వీసెస్ ఆఫీసర్ దిశ ఎం చైతన్యకుమార్, క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ దిశా పి కిరణ్ కుమార్, వైద్య అధికారులు డాక్టర్ మనోజ్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ బాల సుధా, బాపట్ల ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ, జిల్లా సైన్స్ ఆఫీసర్ సాదిక్, ఐసిటిసి ఏఆర్టిడిఎస్ఆర్సి, బ్లడ్ బ్యాంక్, టీ బి సిబ్బంది, న్యాయ సేవాధికార సంస్థ ప్యారా లీగల్ వాలంటీర్లు, సిబ్బంది, బాపట్ల జిల్లా వైద్య, ఆరోగ్య సిబ్బంది, గ్రామ సిరి హెల్ప్ మహిళా మండలి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, హెల్ప్ పి డి బివి సాగర్, ప్రోగ్రాం మేనేజర్లు, సిబ్బంది, పి ఎస్ కే నర్సింగ్ కాలేజీ, బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ, ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ





(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 1)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఒకటవ తేదీన పెన్షన్ పంపిణీ కార్యక్రమం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పొదిలి పట్టణంలోని ఐదో సచివాలయం పరిధిలో టీడీపీ రాష్ట్రకార్యదర్శి గునుపూడి భాస్కర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి శ్రీ నిర్మ మహేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ వొగ్గు వెంకటరామయ్య, యూనిట్ కన్వీనర్ కారంశెట్టి కిషోర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భీమవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 1)

మండలంలోని భీమవరం గ్రామంలో సోమవారం 1వ తేదీన





ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేపట్టారు. లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్ళి పెన్షన్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భీమవరం పంచాయతీ కార్యదర్శి ఏ అంజయ్య, సీనియర్ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు జాజుల రవి, యూనిట్ ఇంచార్జ్ జీ వి చలపతిరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాకర్లపూడి వెంకట రామరాజు, కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ చేసిన ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 1)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ పంపిణీలో భాగంగా సోమవారం పట్టణంలో ఆంజనేయస్వామి వీధిలో పొదిలి ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి లబ్ధిదారులకు పెన్షన్ నగదు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాగుంట సుబ్బరామరెడ్డి మరణం ప్రకాశం జిల్లాకు తీరని లోటు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 1)

దివంగత పార్లమెంట్ సభ్యులు మాగుంట సుబ్బరామరెడ్డి మరణం ప్రకాశం జిల్లాకు తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి అన్నారు. స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి 30వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఒంగోలు రామ్ నగర్ లోని ఆయన నివాసం నందు జరిగిన వర్ధంతి వేడుకల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాగుంట రాఘవరెడ్డి, నికిల్‌రెడ్డిలతో పాటు కరణం బలరామకృష్ణమూర్తి పాల్గొన్నారు. ముందుగా సుబ్బరామన్న చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ఎన్టీ రామారావు లు సైతం సుబ్బరామరెడ్డి సేవలను కొనియాడారని గుర్తు చేశారు. ప్రకాశం జిల్లాలో అన్నీ నియోజకవర్గాల్లో ప్రజాసేవను మాగుంట సుబ్బరామరెడ్డి కొనసాగించారని అన్నారు. వెనుకబడిన ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చడంతోపాటు ఎంతోమంది పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత మాగుంట కుటుంబానిది అని కొనియాడారు. సుబ్బరామిరెడ్డి ఆశయాన్ని అందిపుచ్చుకొని ఆయన సోదరులు ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రజాసేవలో ముందుకు వెళుతున్నారని తెలిపారు. సుబ్బరామరెడ్డి ఆశయాలను మాగుంట కుటుంబం నిర్విరామంగా కొనసాగించాలని కరణం బలరాం ఆకాంక్షించారు. అనంతరం మాగుంట కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని కరణం పంచుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, తాత ప్రసాద్, అయినబత్తిన ఘనశ్యామ్, బెల్లం సత్యం, కుప్ప రంగసాయి, బంగారురెడ్డి, సిరిగిరి రంగారావు, పోలవరపు చంటి, చెరుకూరి లక్ష్మీ, సీతమ్మ, సుధాకర్, ఆత్మకూరి బ్రహ్మయ్య, పసుపులేటి శ్రీను, చింతపల్లి గోపి, హనుమరెడ్డి, రంగసాయి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల ఒకటో తేదీ పండుగలా ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 1)

చీమకుర్తి పట్టణ పరిధిలో సోమవారం ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ల కార్యక్రమం ప్రతి ఏరియాలో యూనిట్ ఇంచార్జ్‌లు, క్లస్టర్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు, వార్డు ఇన్చార్జిలు, ప్రభుత్వ అధికారులతో కలిసి పాల్గొని పంపిణీ చేశారు. టౌన్ పరిధిలోని రాంనగర్, తూర్పు పాలెం, క్రిస్టియన్ పాలెం, గాంధీనగర్, నెహ్రూ నగర్, వీవర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఆ ప్రాంతానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ యూనిట్, క్లస్టర్ , బూత్, వార్డ్ ఇన్చార్జిల్ ఆధ్వర్యంలో జరిగాయి. ఉదయం 10 గంటల లోపే 85% పైగా పెన్షన్ల పంపిణీ చేశారు.





# మహిళా మార్ట్ అక్రమాల పై విచారణ చేపట్టాలి

## సిపిఎం డిమాండ్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 1)

ఒంగోలు నగరంలో మహిళా మార్ట్ పేరుతో భారీ స్థాయిలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి, ప్రజల నుంచి వసూలు చేసిన మొత్తం డబ్బును సభ్యులకు వెంటనే చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేసింది. సోమవారం ఆ పార్టీ నగర కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు మాట్లాడారు. సుందరయ్య భవనంలో జి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్కే బాబు, నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడారు. మార్ట్ విషయంలో ప్రభుత్వం, జిల్లా అధికారుల నిర్లక్ష్యమే అవినీతి పెరగడానికి కారణమని పార్టీ తీవ్ర విమర్శలు చేశారు. 2022లో వైయస్సార్ ప్రభుత్వం మహిళా మార్ట్ పేరుతో పొదుపు సంఘాల సభ్యుల వద్ద నుండి ఒక్కొక్కరికి 150 రూపాయలు చొప్పున 50 డివిజన్లలో కలిపి సుమారు రూ 55 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు వారు ఆరోపించారు. అలాగే ఆర్పీల వద్ద నుంచి ఏసీ–ఫ్యాన్ లు ఏర్పాటు చేస్తామని చెప్పి ఒక్కొక్కరి నుంచి 3,000 రూపాయలు, మొత్తం 6 లక్షలు వసూలు చేశారన్నారు. మొత్తంగా 68 లక్షల రూపాయలు సేకరించినప్పటికీ, ప్రస్తుతం ఖాతాల్లో కేవలం 27 లక్షలు మాత్రమే ఉండటం భారీ గోల్‌మాల్‌కు నిదర్శనమని పార్టీ నాయకులు ఆరోపించారు. మార్ట్ ప్రారంభించిన తర్వాత వచ్చిన రూ 28 లక్షల ప్రాఫిట్, అలాగే ప్రాఫిట్ ఖాతాలోని మొత్తం సభ్యులకు చెల్లించకుండా అధికారులు దానిని గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నించినట్లు ఆర్పీలు ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. సభ్యుల నిరసనలు, ప్రతినిధి బృందాల ఒత్తిడి, పత్రికలలో పలు వార్తల నేపథ్యంలో ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోకపోవడాన్ని పార్టీ తీవ్రంగా ఆరోపించింది. జిల్లా అధికారులు 'మహిళా వికాసం' యాప్ పేరుతో లోన్లు మంజూరు చేయకుండా బ్యాంకర్లపై ఒత్తిడి తెచ్చి, సభ్యులు తమ అవసరాలకు లోన్లు పొందకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని సిపిఎం ఆరోపించారు. ఏదయినా అధికారి రిక్వెస్ట్ ఇవ్వాలంటే 3,000 రూపాయలు లంచం వసూలు చేస్తున్నారని, కొత్త ఆర్పీలు లాగిన్ అవ్వాలంటే వేల రూపాయలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. జిల్లా పీడీ కార్యాలయం అవినీతి కేంద్రంగా మారిపోయిందని, గత ప్రభుత్వ కాలంలో కూడా బోగస్ సంఘాలు సృష్టించి లక్షలాదిగా మోసాలు జరిగాయని పేర్కొన్నారు. దర్యాప్తు పేరుతో నెలల తరబడి కాలం గడుపుతున్న అధికారులను సిపిఎం తీవ్రంగా దుయ్యబట్టారు. మహిళా మార్ట్ వ్యవహారంపై తక్షణమే ప్రత్యేక దర్యాప్తు చేపట్టి దోషులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సేకరించిన మొత్తం డబ్బును సభ్యులకు వెంటనే రిఫండ్ చేయాలని పార్టీ డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, ఎన్ వీరాస్వామి, నగర నాయకులు ఎస్‌డి హుస్సేన్, టి మహేష్, బివి రావు, జి ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలా గంజాయిని ప్రోత్సహించం దొరికితే వెంటనే అరెస్టులే

దిత్వా తుపాన్ పై ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 1)
గత ప్రభుత్వంలా కూటమి ప్రభుత్వం గంజాయిని ప్రోత్సహించదని, ఎక్కడ దొరికిన వెంటనే అరెస్టు చేస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హెచ్చరించారు. మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి 30వ వర్ధంతి కార్యక్రమం ఒంగోలులోని పివిఆర్ గ్రౌండ్స్ లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక బృందం ద్వారా గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను ఉంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. ఎవరి వద్ద గంజాయి ఉన్న వెంటనే అరెస్టు చేస్తారని హెచ్చరించారు. దిత్వా తుఫానును ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధంగా ఉందన్నారు. బాపట్ల జిల్లా నుండి తిరుపతి వరకు ఎటువంటి విపత్తు జరగకుండా ప్రత్యేక బృందాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉందన్నారు.

# ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిసెంబర్ 1)
స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి డాక్టర్ పి వి మల్లికార్జునరావు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి గురించి విద్యార్థులకు సమాజంలో మార్పు తీసుకొని రావాలని, వ్యాధిగ్రస్తులపై వివక్షత లేకుండా సమాజంలో ఉన్న అపోహలు తొలగించడానికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధికాదని, లైంగిక చర్యల వల్ల, అపరిచిత వ్యక్తులతో లైంగిక సంబంధాలు , కలుషిత రక్త మార్పిడి వలన ఈ వ్యాధి వ్యాపించినని విద్యార్థులతో అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు కృష్ణ చైతన్య, రవికిరణ్, శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపల్ జి రాజేంద్ర బాబు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజుపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 1) మండలం రాజుపాలెం గ్రామంలో సోమవారం 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో పాటు రాజుపాలెం టిడిపి యువ నాయకులు కందగడ్ల సాయి వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేత

సంతోషం వ్యక్తం చేసిన వృద్ధులు, దివ్యాంగులు
చల్లగా ఉండాలని ఎమ్మెల్యేను ఆశీర్వదించిన అవ్వాతాతలు









(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 1)
ఎన్నికలకు ముందు చెప్పినట్లుగా, పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు సంపూర్తి విశ్వాసంతో ఉన్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కేవలం పింఛన్ల కోసం ప్రతి ఏటా బడ్జెట్లో సుమారు 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. ఉలవపాడు మండలం ఉలవపాడు గ్రామంలోని మసీదు ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పింఛన్లను ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారు సోమవారం పంపిణీ చేశారు. స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, వారి యోగక్షేమాలు విచారిస్తూ, పింఛను నగదును అందజేశారు. ప్రతినెల 1వ తేదీన పింఛన్ నగదు అందటానికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చలవేనని, కుటుంబ పెద్దబిడ్డ లాగా తమ బాగోగులు చూసుకుంటున్నారని పలువురు వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. పండుటాకుల కడుపు నింపుతున్న ఈ కూటమి ప్రభుత్వం, మంచి పనులు చేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు చల్లగా ఉండాలని నిండు మనసుతో ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే నాగేశ్వరావు గారు మాట్లాడుతూ ప్రతి నెల మొదటి రోజే 95 శాతం పింఛన్లను లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలు విషయంలో చంద్రబాబు నాయుడు గారు ఎక్కడా రాజీ పడటం లేదని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో ఏడాదికి 250 చొప్పున మాత్రమే పింఛన్ పెంచారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వృద్ధులకు ఇచ్చే పింఛన్ మొత్తాన్ని ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచారని గుర్తు చేశారు. అలాగే దివ్యాంగులకు 6 వేలు, శాశ్వత వైకల్యం ఉన్నవారికి 15 వేలు పింఛన్ ఇస్తున్నామన్నారు. ఇంకా అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి సంక్షేమ కార్యక్రమాల అమలుపట్ల మెజారిటీ ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యే చెప్పారు. ప్రధానంగా ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు పట్టలేని ఆనందంతో ఉన్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలకు నిధుల కొరత లేదని, అభివృద్ధి పనులు మళ్లీ ఊపందుకున్నాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. జగన్ ప్రభుత్వంలో పంచాయతీలకు వచ్చే నిధులను క్షణాల్లో మాయం చేసేవారని, పల్లెల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఎమ్మెల్యే విమర్శించారు. కానీ ఇప్పుడు 15 ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు సక్రమంగా విడుదల చేస్తున్నామని చెప్పారు. ఉలవపాడు లోని మసీదు ప్రాంతంలో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యేగారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు ఉలవపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరుతోటి గిరిబాబు, పార్టీ నాయకులు ఎండి అబ్దుల్ కరీం, ఎస్కే బాబు, మండల మైనార్టీ అధ్యక్షుడు పటాన్ రాహుల్, ఎస్ఎం భాషా బ్రదర్స్, అబ్దుల్ ఖాదర్, ఎస్ కే రహంతుల్లా. ఎస్ కే ఏజస్, సాత్యిక్ షాజహాన్, ఎంపీటీసీ దార్ల యలమందమ్మ తొట్టెంపూడి మాల్యాద్రి, బాపనపల్లి పవన్ కుమార్, బడిదల సాంబయ్య, కొండప నాయుడు, బత్తుల రమేష్, దార్ల కోటేశ్వరరావు, చింతల సింగయ్య, ఓగుబోయిన మాల్యాద్రి, ఓగుబోయిన యానాది, అమ్మనబ్రోలు రమేష్, అమ్మనబ్రోలు మాధవ, కోటేశ్వరరావు, గోపాల్ రెడ్డి, దాసరి వెంకటరావు, దాసరి వెంకటేష్, రావినూతల కనకారావు. రాయపాటి నాగేశ్వరరావు, టి తిరుపతి మరియు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల సభ్యులు, కూటమి నేతలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పట్ల అవగాహనతోనే సంపూర్ణంగా నిర్మూలించగలం

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 1)
ఎయిడ్స్ పట్ల అవగాహనతోనే ఈ వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించగలమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా సోమవారం ఉదయం జిల్లా ఎయిడ్స్ నివారణ విభాగ ఆధ్వర్యంలో ఒంగోలులో నిర్వహించిన అవగాహన ర్యాలీలో మంత్రితో పాటు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ పి రాజాబాబు, స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సుమారు 700 మందితో ప్రకాశం భవనం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని అతిథులు జెండా ఊపి, గాలిలోకి బెలూన్లు వదిలి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నివారణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల గణనీయంగా కేసులు తగ్గాయి అన్నారు. సమాజం నుంచి ఈ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వ్యాధి సంక్రమణ, వ్యాప్తిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారి బాలాజీ, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎన్జీవో కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షరీఫ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.






# మాగుంట సుబ్బరామిరెడ్డి ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివి

సుబ్బరామిరెడ్డి విద్యా సంస్థలు నెలకొల్పి
ఈ ప్రాంత పేదలకు విద్యను చేరువ చేశారు
తన చివరి శ్వాస వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ
సమాజహితం కోసం మాగుంట పాటుపడ్డారు
జిల్లా అభివృద్ధిలో మాగుంట కుటుంబానిది చెరగని ముద్ర
మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 1)
మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివని, ఆయన తన చివరి శ్వాస వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజహితం కోసం పాటుపడ్డారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కొనియాడారు. మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం నాడు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీతో కలిసి ఒంగోలు అద్దంకి బస్టాండ్ లో సుబ్బరామిరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి మంత్రి డా. స్వామి నివాళులర్పించారు. అనంతరం పీవీఆర్ బాయ్స్ హై స్కూల్ లో జరిగిన సుబ్బరామిరెడ్డి వర్ధంతి సభలో మంత్రి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రజా ప్రతినిధిగా మాగుంట సుబ్బరామిరెడ్డి ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివి. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సుబ్బరామిరెడ్డి పాటుపడ్డారు. విద్యాసంస్థలు నెలకొల్పి ఈ ప్రాంతంలోని పేదలకు విద్యనందించారు. ఆయన చివరి శ్వాస వరకు పేదలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజహితం కోసం పాటుపడ్డారు. ప్రకాశం జిల్లా అభివృద్ధిపై మాగుంట కుటుంబం చెరగని ముద్ర వేసిందని, అందుకే నేటికీ జిల్లాలో ఆ కుటుంబానికి ప్రజా ఆదరణ ఉందని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# కనిగిరి సిఐగా ఉప్పు శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, డిశంబర్ 1)
కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఉప్పు శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఉప్పు శ్రీనివాసులు గత టీడీపీ ప్రభుత్వ పాలనలో హనుమంతునిపాడు, కనిగిరి మండలాల్లో ఎస్ఐగా విధులు నిర్వర్తించారు. ఆ రెండు మండలాల్లో శాంతిభద్రతల ను కాపాడడంలో ఆయన కీలకంగా పని చేశారు. గత టిడిపి ప్రభుత్వంలో ఎస్ఐగా పని ఉప్పు శ్రీనివాసులు మరలా కూటమి ప్రభుత్వంలో సర్కిల్ ఇన్స్పెక్టర్గా రావడం గమనార్హం. కనిగిరి సర్కిల్ పై మంచి అవగాహన ఉన్న ఉప్పు శ్రీనివాసులు సిఐ గా బాధ్యతలు స్వీకరించడం పట్ల బిసి వర్గాలతో పాటు సామాజిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయన సోమవారం రాత్రి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



# దిత్వా తుఫానుతో జిల్లాలో అధిక వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 1)

దిత్వా తుఫాను కారణంగా జిల్లాలో అధిక వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దిత్వా తుఫాను కారణంగా ఎక్కడ కూడా పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. ఇటీవల కురిసిన మొంథా తుఫాను కారణంగా తీసుకున్న జాగ్రత్తలను దృష్టిలో పెట్టుకుని అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన అన్నారు. మొంథా తుఫాను కారణంగా తీసుకున్న జాగ్రత్తలపై వ్యక్తిగతంగా చాలా వివరంగా పనిచేయడమైనదని ఆయన తెలిపారు. ఇప్పుడు ఆ రకంగా అధికారులు పనిచేయాలన్నారు. గతంలో తుఫాను ఎదుర్కొన్నాం, వరి కొనుగోలు చేశాం, పురుగు మందుల ఉత్పత్తిదారుకు సంబంధించి పనులు చేయడమైనదని వీటన్నింటికి ఒక ఎస్ ఓ పి ప్రకారం ముందుకు వెళ్లినట్లు ఆయన తెలిపారు. అధికారులందరూ ఎస్ఓపి ప్రకారం ముందు వెళ్లాలన్నారు. గ్రామ సచివాలయాలలో నైపుణ్యం కలిగిన సిబ్బంది ఉన్నారని, వారికి శిక్షణ ఇచ్చి వారి సేవలను వినియోగించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రతి గ్రామ సచివాలయం ఒక యూనిట్ గా ఏర్పాటు చేసుకొని మండల స్థాయి అధికారిని సూపర్వైజర్ గా ఏర్పాటు చేసి ఒక ప్రణాళిక ప్రకారం పని చేయాలని ఆయన అన్నారు. ప్రతి శాఖకు అవసరమైన జూమ్ లైసెన్స్ కొనుగోలు చేయాలని, వాటికి సంబంధించి ప్రతిపాదనలను అందజేయాలని ఆయన అధికారులకు సూచించారు. అధికారులు నిరంతరము జూమ్ సమావేశాలను ఏర్పాటు చేస్తూ వారి పరిధిలోని మండల, గ్రామస్థాయి అధికారులకు సూచనలు సలహాలు అందజేస్తూ, వారి పనితనాన్ని మెరుగుపరిచే దిశగా పనిచేయాలని ఆయన అన్నారు. జిల్లా అధికారులు గ్రామ పంచాయతీ స్థాయిలో సిబ్బందిని ఏర్పాటు చేసుకొని పని వివరాలను ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు చేస్తూ డాష్ బోర్డులో ఉంచాలని ఆయన అన్నారు. దిత్వా తుఫాను కారణంగా వీచే గాలులకు ఏపీఎస్పీడీసీఎల్ కు సంబంధించిన విద్యుత్ స్తంభాలు పడిపోయిన వెంటనే వాటిని పునరుద్ధరించాలని వాటి వివరాలు ఎప్పటికప్పుడు డాష్ బోర్డులో నిక్షిప్తం చేయాలని ఆయన అన్నారు. దిత్వా తుఫాను కారణంగా పంట నష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. జిల్లాలో 10 శాతం కూడా వరి కోత అవలేదని, వరి దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, మండల స్థాయిలో ఒక టీం ఏర్పాటు చేసుకొని అన్ని శాఖల అధికారులతో ఒక ప్రణాళిక ప్రకారం పని చేయాలని ఆయన అన్నారు. ప్రతి మండలంలో వాగులు, కాలువలు సంబంధించి మ్యాప్ తయారు చేయాలన్నారు. అధికారులు వారి పనులను సూక్ష్మ పరిశీలనలో చేయాలన్నారు. అధికారులు వారి శాఖకు సంబంధించి పనులను ఎప్పటికప్పుడు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి వాటికి పరిష్కార మార్గాలు చూడాలని ఆయన అన్నారు. జిల్లా అభివృద్ధికి కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసినప్పుడు ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయని ఆయన అన్నారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలో ఆ పనితనం కనపడాలన్నారు. ఒక చక్కని జిల్లా ఏర్పాటుకు అధికారులు అందరూ కృషి చేయాలన్నారు. జిల్లా అధికారులందరూ వారి కార్యాలయ సిబ్బందిని పని చేయించడంలో మీ సమర్థతను చూపించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రభుత్వం డిప్యూటీ ఎంపీడీవో స్థాయి అధికారులను మండల జిఎస్డబ్ల్యూఎస్ అధికారులుగా 26 జిల్లాలకు 686 మందిని నియమించినట్లు ఆయన తెలిపారు. మండల జీఎస్టీపీఎస్ అధికారులకు ఉత్తర్వులు ఇచ్చిన వాటిలో బాపట్ల జిల్లా మొదటి జిల్లా అని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చినప్పుడు అధికారులకు ఇచ్చిన సూచన మేరకు పనులు పూర్తి చేసి ఉండాలని, సమస్యలను అధిగమించి ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, అన్ని శాఖల జిల్లా అధికారులు, వీక్షణ సమావేశం

# ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 1)

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం నిజాంపట్నంలోని మేకల శోభారాణి ఇంటికి జిల్లా కలెక్టర్ వెళ్లి పింఛన్ నగదు అందజేశారు. ప్రజల కొరకు ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. సదరు లబ్ధిదారురాలైన శోభారాణితో కలెక్టర్ మాట్లాడారు. తాగునీటి కొరకు ఇబ్బందులు పడుతున్నామని ఆమె కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఆర్డబ్ల్యూఎస్ ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అరటి బోదెలతో గృహ ఉపకారణాలు తయారు చేస్తున్న మహిళలతో కలెక్టర్ మాట్లాడారు. తుపాను షెల్టర్లులో అరటి బోదెలతో గృహ ఉపకారణాల తయారీపై శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. ఒక స్వచ్ఛంద సంస్థ సహకారంతో అనంతపురం నుంచి అరటి బోదెలు తెప్పించుకుని వివిధ రకాల వస్తువులను తయారుచేయడాన్ని ఆయన పరిశీలించారు. సుగంధ పరిమళాలు వెదజల్లే కొవ్వొత్తులను తయారు చేయడంలో వారి ఆసక్తిని చూసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ స్వయంగా రూ.500లకు కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించారు. గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన ఆరా తీశారు. వరి పంట సాగు చేసిన రైతులు ఆందోళన చెందకుండా వ్యవసాయశాఖ సిబ్బంది అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. నిజాంపట్నంలోని రైతు సేవ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులకు గోనె సంచులు, టార్పాలిన్ పట్టలను ఉచితంగా పంపిణీ చేశారు. వర్షానికి పడవకుండా ధాన్యాన్ని భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు. భారీ వర్షాల హెచ్చరికలతో అత్యవసరంగా గోదాములను గుర్తించామని రైతులకు తెలిపారు. అన్ని ప్రాంతాలలో గోదాములు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. నిజాంపట్నంలో 30 ట్రాక్టర్లను రైస్ మిల్లులకు అనుసంధానించామని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన వాహనాలను రైతులు తెచ్చుకోవచ్చన్నారు. వాటికి జిపిఎస్ అమర్చాల్సి ఉందన్నారు. రైతులు వరి పంట కోసిన తర్వాత వర్షానికి తడవకుండా భద్రంగా ఉంచుకోవాలన్నారు. తదుపరి తేమ 17 శాతానికి రాగానే రైతు సేవా కేంద్రాలలో అమ్ముకోవచ్చన్నారు. ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి, తహసిల్దార్ శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

# దళిత హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో నిరసన






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 1)

దళిత హక్కుల పోరాట సంఘము ఆధ్వర్యంలో ఒంగోలు లోని కలెక్టర్ ఆఫీసు ముందు నిరసన శ్రమని చేపట్టారు. ఈ సందర్భంగా చప్పిడి రవిశంకర్ మాట్లాడుతూ ఈద జాస్మిన్ నివాసం ఉంటున్న ఇంటిని కూల్పించిన పసుపులేటి శ్రీనివాసులు తండ్రి పెద్దమాలకొండయ్య, ఒంగోలు నగర టౌన్ ప్లానింగ్ అధికారులు, వెంకటరావు, తాలూకా పోలీసుల మీద కేసు నమోదు చేయించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాకు న్యాయం చేయాలని కోరారు. సోమవారం వారు మాట్లాడుతూ నా పేరు ఈద జాస్మిన్ . భర్త విజయ్. నగరంలోని నెహ్రూ కాలనీ నందు డీకే ప్రభుత్వ భూమి నందు గత 20 సంవత్సరాలుగా రేకుల షెడ్డు వేసుకొని. హెూటల్లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాము. మా స్థలమునకు పన్ను, కరెంటు మీటర్ కూడా ఉన్నది. మా ఇంటిని 28.11. 2025 మధ్యాహ్నం సుమారు 12 గంటల నుండి 1:00 లోపు ఒంగోలు టౌన్ ప్లానింగ్ అధికారులు, ఉద్యోగి అయిన వెంకట్రావు మరియు కొంతమంది సిబ్బంది ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పోలీస్ వారు జెసిబీతో వచ్చి మా ఇంటి వెనుక భాగం అంతా కూల్చినారు. పసుపులేటి శ్రీనివాసులు ఓసి కులమునకు చెందినవారు వారు కొన్న భూమి కూడ డీకే ప్రభుత్వ భూమి.. అవి దొంగ రిజిస్ట్రేషన్ చేసుకుని.. ఒంగోలు నగరం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులతో, ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ అధికారితో మాట్లాడుకొని పోలీసులతో వచ్చి మా ఇల్లును కొలగొట్టినారు. మేము మీకు ఏమి డాక్యుమెంట్స్ ఉన్నాయో అవి ఇవ్వండి, చూపించండి అని మా ఇంటిని పగలగొట్టేటప్పుడు అడుగ్గా మా మునిసిపల్ కమిషనర్ చెప్పారు. మేం పగల కొడుతున్నాము అని చెప్పి పగలగొట్టినారు వారికి తోడుగా తాలూకు పోలీసులును వారికున్న డాక్యుమెంట్ చూపించమని చెప్పండి. అని అక్కడకి వచ్చిన పోలీసుల్ని కోరగా మీరు కానీ జేసీబీ పగులు కొట్టే టప్పుడు అడ్డు వస్తే మీ మీద కేసు పెట్టి లోపల వేస్తామని చెప్పి మమల్ని బెదిరించి వారికి సహకరించి మా ఇంటిని కూల్చి వేశారు. మాకు 11-8-2025న ఒంగోలు నగర టౌన్ ప్లానింగ్ ఉద్యోగి వెంకట్రావు ఒక నోటీసు మాకు ఇచ్చినాడు. ఆ నోటీసులో 72 గంటల్లో మీ ఇల్లు కూల్చుకోవాలి లేకపోతే మేము వచ్చి కూలుస్తామని చెప్పి నోటీసు ఇచ్చినాడు. ఆ నోటీసు నందు ఎలాంటి మునిసిపల్ కార్యాలయం ముద్ర గాని, ఫలానా తేదీ లోపు ఒంగోలు కమిషనర్కి మీరు వివరణ ఇవ్వాలి అని ఆ నోటీసు మీద లేదు. మేము దళిత నాయకులతో కలసి 27.9.25న ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, మా ఇంటిని కూలుస్తామని చట్టభద్దత లేని నోటీసు ఇచ్చిన ఒంగోలు టౌన్ ప్లానింగ్ అధికారులు, ఉద్యోగి వెంకటరావు పై ఖాళీ చెయ్యండి అని మా దగ్గరకి వచ్చి బెదిరిస్తున్న పసుపులేటి శ్రీనివాసరావు మీద చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని ధర్నా చేశామన్నారు. మా ఇల్లు కూల్చకుండా మాకు న్యాయం చెయ్యాలని అప్పుడు ప్రకాశం జిల్లా డీఆర్వోకి అర్జీ కూడా ఇచ్చామన్నారు. విషయం స్థానిక పత్రికల్లో కూడా వచ్చాయి. 11-8-2025న మున్సిపల్ ఒంగోలు నగర టౌన్ ప్లానింగ్ అధికారులు ఇచ్చిన నోటీసు నందు 72 గంటలు దాటిన తర్వాత మీ ఇల్లు కూలుస్తామని ఒంగోలు నగర మున్సిపల్ కార్యాలయం ముద్ర లేకుండా, ఒంగోలు నగర కమిషనర్ ముద్ర లేకుండా చట్టబద్దత లేని నోటీసు ఇచ్చిన తర్వాత మా ఇంటిని కాళీ చేయాలని బెదిరిస్తున్న పసుపులేటి శ్రీనివాసరావు మీద, అదే విధంగా ఒంగోలు టౌన్ ప్లాన్ అధికారులు, ఉద్యోగ వెంకట్రావు మీద కేసు నమోదు చర్యలు తీసుకోవాలని 27.9.25 ప్రకాశం భవనం ముందు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి వారిమీద డీఆర్వోకి అర్జీ ఇవ్వగా మా మీద పగ కక్షలు పెట్టుకొని 28.11.25 అనగా దాదాపు 3 నెలలు దాటిన తర్వాత మా ఇంటిని కూలగొట్టించిన పసుపులేటి శ్రీనివాసరావు, చట్టబద్ధత, ముద్ర లేని నోటీసు ఇచ్చిన మున్సిపల్ నగర పాలక టౌన్ ప్లానింగ్ అధికారుల మీద, ఉద్యోగి వెంకట్రావు మీద, దగ్గరుండి కూలగొట్టించిన తాలూకా పోలీసులు వారి మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి మాకు న్యాయం చేయాలని, మాకు వారి నుండి రక్షణ కల్పించాలని వేడుకుంటున్నారు. పడగొట్టిన వారి ఇంటిని ప్రకాశం జిల్లా కలెక్టర్ చూడాలని, ఉన్నతాధికారులతో విచారణ చేయించాలని చప్పిడి రవి శంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో యమ్ వెంకట్, యమ్ గణేష్, ఓ కృష్ణ, సీహెచ్ స్రవతి, మల్లికార్జున, ఈద విజయ్, బాలమ్మ, చెన్నమ్మ, ఈద జాస్మిన్, రంగమ్మ, సుమలత, కావేరి, యేసుదాసు, రమణ, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి స్మగ్లింగ్ జరుగుతుంటే ప్రభుత్వం, అధికారులు ఏం చేస్తున్నారు

### 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు ,ఉలవపాడు, డిసెంబర్ 1)

నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో విచ్చలవిడిగా గంజాయి స్మగ్లింగ్ జరుగుతుంటే ప్రభుత్వం, అధికారులు ఏం చేస్తున్నారని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. పోరాడుతున్న సిపిఎం పార్టీ కార్యకర్త పెంచలయ్యను అతి దారుణంగా హత్య చేయటం దారుణమన్నారు. హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని, నిందితులకు కొమ్ముకాస్తున్న నాయకులను కూడా వెంటనే అరెస్ట్ చేయాలని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. యువకులను గంజాయికి బానిసలు చేస్తూ లక్షలు సంపాదిస్తూ రాజకీయ నాయకులతో ఫోటోలు దిగుతూ తమ స్మగ్లింగ్ వ్యాపారాన్ని మూడు పూలు ఆరు కాయలుగా యదేచ్ఛగా వ్యాపారం చేస్తూ యువకులను బానిసలుగా చేస్తున్నటువంటి వ్యక్తుల పై కఠినంగా వ్యవహరించాలని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ వెంటనే పెంచలయ్య కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించాలని, పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని శ్రీనివాసులు కోరారు.

## రిమ్స్‌ను కార్పొరేట్ హాస్పటల్స్‌కు ధీటుగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 1)

ఒంగోలు రిమ్స్‌ను కార్పోరేట్ హాస్పటల్స్‌కు ధీటుగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో రిమ్స్ హాస్పిటల్ అభివృద్ధి చేయడానికి తీసుకో వలసినచర్యలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారు లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 85 శాతం మంది పేద ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారన్నారు. ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే రిమ్స్ హాస్పటల్ కు వస్తారని ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని ఆయన అధికారులకు చెప్పారు. రిమ్స్ హాస్పిటల్ ప్రాంగణంలో పారిశుద్ధ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని ఆయన అధికారులకు చెప్పారు. హాస్పిటల్ ప్రాంగణం మొత్తం శుభ్రంగా ఉండే విధంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకో వాలన్నారు. రిమ్స్ హాస్పిటల్ అభివృద్ధికి ఆర్కిటెక్ ల సహాయం తో అవసరం మేర నిర్మాణాలు చేపట్టడాని కి చర్యలు తీసుకోవాల ని ఆయన చెప్పారు. రిమ్స్ హాస్పిటల్ కి వచ్చి రోగుల నుండి వస్తువులు సౌకర్యాల పై ఫీడ్ బ్యాక్ తీసుకో వాలని ఆయన చెప్పారు. ఈ సమావే శంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. చిన్న ఓబులేసు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు రిమ్స్ హాస్పిటల్ ప్రిన్సిపల్ డాక్టర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అవ్వ తాతలకు చంద్రన్న భరోసా ముఖ్యమంత్రి ఆదేశాలతో ఎన్టీఆర్ పింఛన్లు అందజేత



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిసెంబర్ 1)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రేరణతో, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు దిశానిర్దేశాల ప్రకారం, పేదల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన "ఎన్టీఆర్ పింఛన్లు పంపిణీ" కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నక్కాశ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మానవతా దృక్పథంతో ముందుకు సాగుతుంది. పేదల జీవితాలను మెరుగుపరచేందుకు పింఛన్ల రూపంలో అందిస్తున్నామన్నారు.

# సంక్షేమ పించన్ల అమలులో దేశంలోనే ఏపీ తొలి స్థానం



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, డిసెంబర్ 1)

కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పెన్షన్లకు రూ.34 వేల కోట్లు ఖర్చు

గత ప్రభుత్వంలో ఒక్క స్పౌజ్ పెన్షన్ కూడా ఇవ్వలేదు

కూటమి ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లను రాయితీతో అందిస్తోంది

ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్







ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని సంక్షేమ ప్రభుత్వం పేదలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇచ్చేందుకే రూ.34 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి మండలం, మైలవరం గ్రామ పంచాయితీ పరిధిలోని ఏలేశ్వరపాలెంలో సోమవారం నాడు మంత్రి గొట్టిపాటి సంక్షేమ పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ప్రభుత్వ పథకాలు అన్నీ అందుతున్నాయా, సచివాలయ సిబ్బంది సరిగా ఇస్తున్నారా అంటూ ప్రజల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం స్పౌంజ్ పింఛన్లను ఒక్కటి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు లక్ష ఎనిమిది వేల స్పౌజ్ పింఛన్లను మంజూరు చేసినట్లు వివరించారు. సంక్షేమ పథకాల అమలుకు కేరాఫ్ గా సీఎం చంద్రబాబు నాయుడు నిలుస్తున్నారని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో సుమారు 65 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇస్తున్నామన్నారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మైలవరం గ్రామ పంచాయితీ పరిధిలో ఒక రైతుకు సబ్సిడీపై ట్రాక్టర్ ను ఈ సందర్భంగా అందజేశారు. అన్నదాతకు ఉపయుక్తంగా ఉండాలని 90 శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను అందజేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు అయితే 100 శాతం సబ్సిడీతో కొన్ని వ్యవసాయ పనిముట్లను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలు చేసి కూడా రైతులకు డబ్బులు ఇవ్వకుండా మొండి చెయ్యి చూపితే., కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ధాన్యం కొనుగోలు డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేశామని ఆయన వెల్లడించారు.

ప్రభుత్వ విద్యాలయాల్లో మరింత మెరుగైన విద్య...

అద్దంకి మండలంలోని మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 162 మంది విద్యార్థులకు సోమవారం మంత్రి గొట్టిపాటి సైకిళ్లను ఉచితంగా అందజేశారు. విద్యార్థులకు సైకిళ్లను అందించడంలో ఆర్థిక సహాయం చేసిన ఎన్ఆర్ఇడిసిఏపి, అసిస్ట్ సంస్థలను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. అసిస్ట్ సేవా సంస్థ అద్దంకి నియోజకవర్గం వ్యాప్తంగా సైకిళ్ల పంపిణీకి ముందుకు వచ్చినట్లు స్పష్టం చేశారు. సైకిళ్ల పంపిణీ సందర్భంగా విద్యార్థులతో మంత్రి గొట్టిపాటి ముచ్చటించారు. ప్రైవేటు విద్యకు ధీటుగా, డిఎస్సీ ద్వారా 16,300 మంది వెల్ క్వాలిఫైడ్ ఉపాధ్యాయలను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేశామని ఆయన తెలిపారు. విద్యార్థులు అందరూ కష్ట పడి చదవాలన్నారు. ఉద్యోగాల కోసం పోటీతత్వం పెరిగిందని మంత్రి గుర్తు చేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులు అందరూ 500 పైగా మార్కులు తెచ్చుకునేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు సక్రమంగా పాఠశాలలకు రావడం కోసమే, అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు 5,300 మందికి పైగా ఉచితంగా సైకిళ్లను అందించామని మంత్రి తెలిపారు.

మరింత నాణ్యంగా మధ్యాహ్న భోజనం...

విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని మరింత నాణ్యంగా అందిస్తామని మంత్రి గొట్టపాటి స్పష్టం చేశారు. మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి తనిఖీ చేశారు.

## స్కూల్ బస్సులపై స్పెషల్ డ్రైవ్





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 1)

ఆంధ్రప్రదేశ్ రవాణా కమిషనర్, ప్రకాశం జిల్లా ఉప రవాణా శాఖ అధికారి ఆర్ సుశీల ఆదేశాల మేరకు మార్కాపురం డివిజన్ పరిధిలో ఉన్న స్కూల్ బస్సుల పై సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మార్కాపురంలో 38 స్కూల్ బస్సులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా 2 స్కూల్ బస్సులకి ఎఫ్‌డీఎస్ఎస్ లేని కారణంతో మార్కాపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ మాధవరావు నోటీసు ఇచ్చారు. నోటీసులో 10 రోజులు వారికి గడువు ఇవ్వడం జరిగింది. 10 రోజులు ఎఫ్‌డీఎస్ఎస్ లేని యడల బస్సులు సీజ్ చేయడం జరుగుతుంది అని చెప్పారు. బస్సులకు ఉండాల్సిన నియమాలను ఆయన వివరించారు. ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఉండాలి మరియు ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఉన్న దగ్గర అక్కడ ఉన్న సీట్లు తొలగించాలి. ప్రతి సీటు దగ్గర హేమర్ తప్పనిసరిగా ఉండాలి. ఫైర్ సిలిండర్లు తప్పనిసరిగా ఉండాలి. ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్ ఉండాలి. వెహికల్ ఇంజిన్ కి తప్పనిసరిగా ఎఫ్‌డీఎస్ఎస్ బిగించాలి. 2019 అక్టోబర్ 1 తర్వాతి మోడల్ స్కూల్ బస్సులకి తప్పనిసరిగా ఎఫ్డిఎస్ఎస్ బిగించి ఉండాలన్నారు. అలా లేని యెడల స్కూల్ బస్సులకు జరిమానా విధించి సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా స్కూల్ బస్సు యాజమాన్యానికి ప్రభుత్వం పెట్టిన నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అలా పాటించని ఎడల కఠిన చర్యలు, జరిమానా విధించి వెహికల్ సీజ్ చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## సినార్డ్ సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి పేషెంట్లకు పోషకాహారం, దుస్తుల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 1)

సినార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ మైగ్రేండ్స్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ జవహర్ ఆధ్వర్యంలో చీమకుర్తిలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హెచ్ఐవి రోగులకు పోషకాహారంమరియు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జవహర్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా అందరూ ఏఆర్టి మెడిసిన్ వాడాలని, అలాగే మంచి పోషకాహారం తీసుకోవాలనీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు సినార్డ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జయలక్ష్మి, ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటేశ్వర్లు, సినార్డ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 1)

మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సోమవారం ఎన్.ఎస్.ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ మహమ్మారి గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రసాయనశాస్త్రం అధ్యాపకులు కిషోర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ లైంగిక, సాంక్రమిక వ్యాధుల పై అవగాహన కలిగి ఉండి వాటికి లోనుకాకుండా దూరంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై సుధాకరబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఆటలాడుతూ, యోగ సాధన చేస్తూ శారిరక, మానసిక ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధితో ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వం

### ఎమ్మెల్యే కందుల సతీమణి వసంత లక్ష్మి

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 1)

రాష్ట్ర వ్యాప్తంగా అనారోగ్యంతో బాధపడుతున్న పేద, బలహీన వర్గాల ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధికంగా డబ్బులు ఖర్చు చేసుకోవడం జరుగుతుంది. అలాంటి వారు ఆర్థికంగా పూర్తిగా చితికిపోవడం జరుగుతుంది. దీన్ని గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక వెసులుబాటును కలిగించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రాష్ట్ర వ్యాప్తంగా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సూచించిన లబ్ధిదారుల మేరకు ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి పేర్కొన్నారు. అందులో భాగంగా మార్కాపురం నియోజకవర్గంలో కందుల నారాయణరెడ్డి సీఎం రిలీఫ్ చెక్కులను ఎక్కువ మంది లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. సీఎం సహాయనిధి పేదలపాలిటి వరమన్నారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న రోగులకు ఇది చాలా స్వాంతన కలిగిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో తుంబేటి పెద్ద కాశయ్య (తర్లుపాడు) రూ.32,100లు, మేకల వెంకట లక్ష్మమ్మ (కలుజువ్వలపాడు)కి రూ.80,185లు, దేశబోయిన రంగ ప్రసాద్ (మంగళకుంట)కి రూ.92,495, బత్తుల అభినవ్ (తుమ్మలచెరువు)కి రూ.40,295లు మొత్తం రూ.2,45,075ల చెక్కులను ఆమె బాధితుల ఇండ్లకు వెళ్ళి స్వయంగా అందించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కందుల సతీమణితో పాటు రాష్ట్ర కమ్మ సంఘం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చనూతల గోపీనాథ్ చౌదరి, మంగళకుంట మాజీ సర్పంచ్ నంబుల లక్ష్మయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు మేకల వెంకట్, గ్రామ కమిటీల అధ్యక్షులు గౌతకట్ల సుబ్బయ్య, ఈర్ల వెంకయ్య, కోలగట్ల కాశీశ్వరరెడ్డి, గోసు వెంకటేశ్వర్లు, కాళంగి పెద్ద శ్రీనివాసులు, ఈర్ల పెద్ద కాశయ్య, ఎస్కే హొమ్, ఎస్ కె ఖాసీం వలీ, గోశపాతుల దాసు, రాజారపు గురవయ్య, వెన్నా వెంకటరెడ్డి, కే గంగాధర్‌రెడ్డి, డి సుబ్బారెడ్డి, తుమ్మలచెరువు గ్రామ పార్టీ అధ్యక్షుడు వలి, మంగళకుంట గ్రామ పార్టీ అధ్యక్షుడు గుమ్మ కాశయ్య, కలుజువ్వలపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకల చిన్నచిరెడ్డి, ఐటిడి మండల అధ్యక్షుడు డి శ్యాం ప్రతాప్, ఎం బెనర్జీ, ఆయా గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









## ఘనంగా ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబేగ్ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 1)

ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి, ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం కాలేజీలో ఆయన అభిమానులు, మిత్రులు, కాలేజి సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను ఆయన చేత కట్ చేయించి, స్వీట్స్ అందరికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలేజి చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్ ను కలిసి బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో బాలమురళీకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ సి హెచ్ అంజమ్మ శ్రీనివాస్, బిసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్, వైసిపి డాక్టర్స్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ మక్బూల్ భాష, మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి చెంచిరెడ్డి, ఏపి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ, సాక్షి పత్రిక ఆర్సీ ఇంచార్జి జి ఎల్ నరసింహారావు, నియోజక వర్గ వైసిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడు బొగ్గరపు శేషయ్య, పార్టీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షులు ఎమ్. ఉత్తమ్ కుమార్, అమ్మవారి ఆలయం పాలక మండలి మాజీ కోశాధికారి రామడుగు రమేష్, సీనియర్ జర్నలిస్ట్ లు ఎస్ కె మహబూబ్ సుభాని, వెన్నా శ్రీనివాస రెడ్డి తదితరులు వున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి అన్నా రాంబాబు,వైసిపి ఇంటలేక్చువల్ విభాగం రాష్ట్ర సెక్రెటరీ మేడా బద్రీనాథ్ తదితర ప్రముఖులు షంషీర్ అలీబెగ్ కు మొబైల్ ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# సాగు భూములు నీట మునగకుండా చర్యలు తీసుకోవాలి





**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 1)

దిత్వా తుపాను ప్రభావంతో భారీ వర్షాలకు నిజాంపట్నంలోని సాగు భూములు నీట మునగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. దిత్వా తుపాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రేపల్లె నియోజకవర్గం నిజాంపట్నం మండలంలో సోమవారం విస్తృతంగా పర్యటించారు. తుపాను షెల్టర్, అందులో వసతి సౌకర్యాలను ఆయన పరిశీలించారు. పునరావాస కేంద్రానికి ఉపయోగపడేలా లేవని, ప్రభుత్వ పాఠశాలను ఎంపిక చేసుకోవాలన్నారు. అక్కడే ఉన్న గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. భారీ వర్షాలకు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలపై సచివాలయం



సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశంతో జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. మురికి కాల్వలు, పంట కాల్వలలో గుర్రపు డెక్క, చిల్లచెట్లను తొలగించాలని, వర్షం నీరు దిగువకు వెళ్లేలా శుభ్రం చేయాలన్నారు. సిద్ధంగా ఉంచిన జెసిబి యంత్రాలను ఆయన పరిశీలించారు. సముద్రంలోకి వేటకు వెళ్లిన మత్స్యకారులను కాపాడేందుకు గజ ఈతగాళ్లకు పంపిణీ చేసిన సంరక్షణ పరికరాలు, లైఫ్ జాకెట్లు, టార్చిలైట్స్, రోప్, ఎయిర్ బెలూన్స్, తదితరమైన వాటిని పరిశీలించారు. సహాయక చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు. రేపల్లె ప్రధాన కాల్వ వద్ద చెడిపోయిన లాక్ లను కలెక్టర్ పరిశీలించారు. తుపాను సమయంలో సముద్ర జలాలు కాల్వలోకి రాకుండా గేట్లు ఎంతో ఉపకరిస్తాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రేపల్లె తదితరమైన ఎగువ ప్రాంతాల నుంచి కాల్వలోకి వరద నీరు సజావుగా వెళ్లడానికి మార్గం సుగుమం చేయాలన్నారు. లాక్ లు పనిచేయకపోవడంతో గత తుపాను సమయంలో ఎగువ భాగంలోని వందలాది ఎకరాలు నీట మునిగాయని చెప్పారు. జెసిబి యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. భారతీయ తీర రక్షణ దళం కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. తీర ప్రాంత సంరక్షణ పై భారతీయ తీర రక్షణ దళం డిప్యూటీ కమాండెంట్, కార్యనిర్వహణ అధికారి వివిఎన్ వివి ప్రసాద్‌తో అర్ధ గంటకు పైగా చర్చించారు. భారతీయ తీర రక్షణ దళం పనితీరు, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం యంత్రాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. నూతనంగా లైట్ హౌస్ నిర్మాణానికి 1.5 ఎకరాల స్థలాన్ని కేటాయించామన్నారు. మెకనైజ్డ్ బోట్లు పర్యవేక్షణ తీరును పరిశీలించారు. ఆయన వెంట రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, తహసిల్దార్ శ్రీనివాసులు, తదితరులు, పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో గీతా జయంతి వేడుకలు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 1)

ప్రకాశం జిల్లా వైఖానస సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ పరాంకుశం కేశవాచార్యులు పర్యవేక్షణలో సోమవారం గీతా జయంతి వేడుకలను





స్థానిక సంస్థ కార్యాలయం భవనంలో ఘనంగా నిర్వహించారు. నారాయణం రమణ దీక్షితులు ఆధ్వర్యంలో డాక్టర్ కేశవాచార్యులు పర్యవేక్షణలో గీతా జ్ఞాన యజ్ఞం జరిగింది, పూర్ణాహుతి నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఆధ్యాత్మిక ఉపన్యాసకులు మాజేటి వెంకటసుబ్బయ్య శాస్త్రి భగవద్గీత ప్రాశస్త్యం గురించి చక్కగా ఉపన్యసించారు. సాయి నాట్య కళాభారతి సంస్థ కళాకారుల నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రకాశం జిల్లా వైఖానస సంఘం నిర్వాహకులు డాక్టర్ కేశవాచార్యులు , డాక్టర్ గంజాం శ్రీనివాసమూర్తి, జెడ్ ఆత్రేయ, బి రాంబాబు, తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఉపన్యాసకులు ఎంవీఎస్ శాస్త్రితో పాటు నృత్య కళాకారులను సత్కరించారు. వైఖానస ఆశ్రమ భవన నిర్మాణానికి దాతలు తమ వంతు సహకారం అందజేయాలని నిర్వాహకులు కోరారు.

# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 1)

ఉప రవాణా కమీషనర్ ఆర్ సుశీల ఉత్తర్వుల మేరకు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాల నందు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, మోటార్ వాహన చట్టాలు, యువతలో బాధ్యతాయుత డ్రైవింగ్ అలవాట్లు, ఆరోగ్యంతో కూడిన సురక్షిత ప్రయాణం అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సహాయ మోటార్ వాహనశాఖ అధికారి కె జయ ప్రకాష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత అంటే చట్టాన్ని పాటించడం మాత్రమే కాదు మన ప్రాణాన్ని, మన కుటుంబాన్ని, సమాజాన్ని రక్షించుకునే జీవన విధానం అని తెలిపారు. మోటార్ వెహికల్ యాక్ట్ 1988, మోటార్ వెహికల్ అమైండ్‌మెంట్ యాక్ట్ 2019, అలాగే సెంట్రల్ మోటార్ వెహికల్ రూల్ 1989 ప్రకారం ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన నియమాలను వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, మొబైల్ ఉపయోగించడం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సీట్ బెల్ట్ లేకుండా కారులో ప్రయాణం, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై విధించే జరిమానాలు మరియు చట్టపరమైన చర్యల గురించి వివరించారు. ముఖ్య రవాణా ఉల్లంఘనలపై చట్టపరమైన జరిమానాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించబడినది. మద్యం సేవించి డ్రైవింగ్ రూ.10,000, జైలు, లైసెన్స్ రద్దు, హెల్మెట్ లేకుండా ప్రయాణం రూ.31,000, లైసెన్స్ సస్పెన్షన్, ట్రిపుల్ రైడింగ్ రూ.1,000, మొబైల్ ఫోన్లో డ్రైవింగ్ రూ.35,000, సీట్ బెల్ట్ లేకుండా కారులో ప్రయాణం రూ.1,000, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ రూ.5,000, ఓవర్ స్పీడింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్ రూ.2,000–35,000.

**ట్రాఫిక్ గుర్తులపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం:** కార్యక్రమంలో తప్పనిసరి, జాగ్రత్త సూచించే, సూచనాత్మక రహదారి సూచికలపై కూడా అవగాహన కల్పించారు. ప్రమాదాల్లో గాయపడినవారిని ఆసుపత్రికి చేర్చిన వారికి పోలీస్ లేదా కోర్టు ప్రశ్నలు ఉండవని, వారి పేరు, చిరునామా అవసరం లేదని, వారిని చట్టం రక్షిస్తుందని తెలియజేశారు. విద్యార్థులకు ప్రత్యేక సూచనలు: బస్సుల్లో క్రమశిక్షణ పాటించాలి, బస్సు పూర్తిగా ఆగకముందు దిగరాదు, రోడ్డు దాటేటప్పుడు జెబ్రా క్రాసింగ్ను ఉపయోగించాలన్నారు. కాలేజీ యాజమాన్యంతో, కాలేజీ ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతూ "రోడ్డు భద్రతా అవగాహనతో పాటు ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం" అని పేర్కొన్నారు. అందుకోసం కళాశాల యాజమాన్యం ప్రతి 6 నెలలకొకసారి విద్యార్థులు, డ్రైవర్లు, బస్సు సిబ్బంది కోసం బీపీ, షుగర్, బ్లడ్ టెస్ట్ వంటి ఆరోగ్య పరీక్షలను నిర్వహించాలని కోరారు. ఇది సేఫ్ డ్రైవింగ్కు అవసరమైన శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమైన ముందడుగు అని పాల్గొన్న అధికారులు అభినందించారు. కార్యక్రమ ముగింపు సందేశం "సురక్షితమైన రోడ్లు సురక్షితమైన జీవితం" చట్టం కోసం కాదు, మన జీవితం కోసం నియమాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కే జయప్రకాష్ సహాయ మోటారు వాహనాల తనిఖీ అధికారి, కళాశాల అధ్యాపకులు, దాదాపుగా 350 మంది విద్యార్థులు, ఎన్‌సీసీ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



# 12వ డివిజన్‌లో పింఛన్ పంపిణీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 1)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం సోమవారం నగరంలోని 12వ డివిజన్ మరాఠిపాలెం నందు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఉడా చైర్మన్ షేక్ రియాజ్, నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, అబ్బూరి శ్రీనివాసరావు, బండారు మదన్, కొఠారి నాగేశ్వరరావు, పసుపులేటి చంద్ర, ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# 27వ డివిజన్లో పింఛన్ పంపిణీ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 1)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు సూచన మేరకు 27వ డివిజన్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, విఆర్ఓ, డైరెక్టర్ పప్పు శ్రీనివాసరావు, డివిజన్ కన్వీనర్, క్లస్టర్ పాలూరి వెంకటేశ్వరరెడ్డి, కో క్లస్టర్ పీఎస్ బాబు, యూనిట్ కన్వీనర్ దనిశెట్టి రాము, తూము రాజేష్, ఇత్తడి ప్రభు, బూత్ కన్వీనర్స్ 182 వాకాటి వెంకటేష్, 181 కూరపాటి లక్ష్మణ్, నారాయణ శివ, తన్నీరు ప్రసాదు, టి హేమంత్, నక్కా ప్రసాద్, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# మణికేశ్వరం గ్రామంలో పింఛన్‌లు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, డిసెంబర్ 1)

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలతో మండలంలోని మణికేశ్వరం గ్రామంలో ఉదయం 7 గంటలకే నాయకులు పెన్షన్‌లు పంపిణీ చేపట్టారు. అవ్వ తాతలు, దివ్యాంగులు, వితంతువులు, పింఛన్ తీసుకుంటూ చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు మరుసటి నెలలోనే "స్పౌజ్" కేటగిరి ద్వారా నూతనంగా మంజూరైన పింఛన్లు వారి వారి ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు షేక్ కరిముల్లా, బడావలి, ఆదినారాయణ, బలరామి రెడ్డి, రవీంద్ర, మాథ్యూస్, రూబేను, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 1)

తన పేరు రోడ్డ యెహెూను. కందుకూరులో రిక్షా కార్మికుడు. భార్య పేరు జాను. వారికి ఇద్దరు చిన్నపిల్లలు. నెల రోజులు పై నుంచి అనారోగ్యంతో ఒంగోలులోని రిమ్స్ కు వచ్చి జాన్ చికిత్స పొందుతున్నారు. నాలుగు రోజుల క్రితం జాను చనిపోయారు. అప్పుంటి నుండి డెడ్ బాడీ మార్చురీలో ఉంది. తనకి పామూరు మండలం బోడవాడ కి తీసుకొని వెళ్లి అంత్యక్రియలు చేద్దామంటే తన దగ్గర డబ్బులు లేవు. ఇద్దరు చిన్నపిల్లలతో మార్చురీ బయట చెట్టు కింద అరుగు మీద నాలుగు రోజుల నుంచి పస్తులు ఉంటూ కనిపించిన వారి అందరికీ ప్రాధాయపడుతూ తిరుగుతూ ఉన్నాడు. వాళ్లు వీళ్లు పెట్టింది అన్నం తింటూ అక్కడే ఉన్నారు. నాలుగు రోజుల నుంచి.. అయ్యా ఇంకా లేట్ అయితే మున్సిపాలిటీ వాళ్ళు తీసుకెళ్తారంట అలా తీసుకెళ్తే నా భార్య డెత్ సర్టిఫికేటు మాకు రాదు అప్పుడు నా ఇద్దరు పిల్లలకి ఇబ్బంది. దయచేసి మా ఊరికి తీసుకుని వెళ్లి నా భార్య అంతక్రియలు చేసుకోవటానికి సహాయం చేయండి అని ప్రాధాయపడుతున్నాడు ఈ అభాగ్యుడు. స్పందించిన సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ తన అంతక్రియలకి, యోహన్ ఉపాధి నిమిత్తము దాతల సహకారంతో సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ ఎస్‌కె సర్దార్ భాష చేతుల మీదగా రూ.38,000లు అందజేశారు.